WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఫిబ్రవరి 2, 2025 | సంపుటి - 21 | సంచిక 136 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

140 కోట్ల ప్రజల ఆశలు

నెరవేర్చేలా బడ్జెట్

- దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

న్యూఢిల్లీ, (నినాదం): నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని,

2

దేశమంటే

మట్టి కాదోయ్ మనుషులోయ్

గురజాడ మాటలతో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం

- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి ప్రవేశ పెట్టిన బడ్జెట్

రూ. 50,65,345

కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన

వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..

12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ

బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

రాష్ట్రపతి ముర్మును కలిసి ప్రతి అందచేత

వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినేట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జకు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

న్యూఢిల్లీ, (నినాదం): వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్ 2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు.

ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం

- వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్‌కు రూపకల్పన
- బడ్జెట్‌లో వ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట
- విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు
- మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్ - రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్ లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు.

ఆపరేషన్ స్మైల్ ద్వారా 161

చిన్నారులకు విముక్తి

అంబర్ కిషోర్ ఝా

4

ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నారులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

మౌళిక వసతులు బావుంటేనే

రాష్ట్ర అభివృద్ధి

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి

4

మౌళిక వసతులు బావుంటేనే రాష్ట్ర అభివృద్ధి బాట పడుతుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అటవీ అనుమతులు లేక పెండింగ్ లో ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని నూతనంగా నియమితులైన ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు..

వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

- మేలు చేకూర్చేలా కేటాయింపులు
- ఊరటనిచ్చేలా ఇన్‌కమ్ ట్యాక్స్
- బడ్జెట్‌పై చంద్రబాబు హర్షం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వివరాలు 2లో..

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే

కఠిన చర్యలు

- ఇసుక క్వారీల్లో అకస్మిక తనిఖీ
- మైనింగ్ కమిషనర్ శశాంక

4

75 ఏళ్లలో ఏనాడూ చూడలేదు

కేంద్రం ప్రభుత్వం రైతు, పేద,

మధ్యతరగతి అనటానికి బడ్జెటే సాక్ష్యం

- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2

కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ

తిట్ల పురాణం తప్ప ఏం రాదు

- ఆఖరికి సఫాయి సిబ్బందికి కూడా పైసలు పడట్లేదు
- దాస్యా నాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

4

బడ్జెట్‌లో తెలంగాణకు

గుండుసున్నా

- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.

2

హైదరాబాద్, (నినాదం): కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడిరది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు.

తెలంగాణకు గాడిద గుడ్డు

బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా

- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

మారనితీరు భారమైన పేరు

- ఎస్సీ నియోజకవర్గంలో దళిత అధికారికి అవమానం
- జాబితాలో ఉన్న పేరును శిలాఫలకంలో తొలగింపు

ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, జనవరి 1 (నినాదం) : పాలకులెవరైనా ప్రభుత్వాలెన్నిమారినా దళితులను మాత్రం వివక్ష వీడటంలేదు. ఉన్నత చదువులు, సాధించిన పదవులు సైతం వారి కనీస గౌరవాన్ని కాపాడటంలో విఫలమవుతున్నాయి. దీంతో ఆయా రంగాల్లో ఈ సామాజికవర్గానికి చెందిన ఎంతటి వ్యక్తులైనా, అధికారులకయినా అవమానాలుతప్పటంలేదు. ఎస్సి నియోజకవర్గంలోనూ ఓ అధికారికి ఆత్మగౌరవం అందని ద్రాక్షే అయింది. శనివారం వికారాబాద్ జిల్లాలో జరిగిన ఓ ప్రారంభోత్సవంలో దర్శనమిచ్చిన ఓ శిలాఫలకం దీనికి అద్దంపట్టింది.

వివరాలివి....

వికారాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం శాసన సభాపతి,స్థానిక ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. అయితే ఇక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకంపై విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సంజీవ పేరును ముద్రించలేదు. దీంతో అతను దళిత వర్గానికి చెందిన అధికారి కాబట్టే ఉన్నతాధికారులు ఆయన పేరును తొలగించినట్లు అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇదే విషయమై సదరు అధి కారి సైతం మీడియా ముఖంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. శిలాఫలకాల ముద్రణకు ముందు జాబితాలో, కంప్యూటర్ డిజైనింగ్ లోనూ తన పేరు ఉన్నప్పటికీ, శిలాఫలకం పై మాత్రం ఎందుకు వేయలేదని పలువురు దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఉద్దేశ పూర్వకంగానే జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు ఆ శాఖలో దళితులపై గత కొన్ని రోజులుగా ఉన్నతాధికారులు వివక్షకు పాల్పడుతున్నారన్న విమర్శలు సైతం ఉన్నాయి. డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉన్న అంబేద్కర్ చిత్రపటాన్ని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకువచ్చి వారం రోజుల క్రితమే తీసివేయించారని విశ్వసనీయంగా తెలిసింది. ఉద్దేశపూర్వకంగానే డివిజనల్ ఇంజనీరు సంజీవ పేరును తొలగించారనే పలువురి వాదన తీవ్ర చర్చనీయాంశమయింది. దీనిపై వికారాబాద్ జిల్లాలోని వివిధ సంఘాల నాయకులతో పాటు, విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగులు, ఇతర శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు సైతం తీవ్రంగా మండిపడుతున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు వెంటనే డివిజనల్ ఇంజనీర్ సంజీవకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అంబేద్కర్ చిత్రపటాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. శనివారం డివిజనల్ ఇంజనీర్‌కు జరిగిన అవమానంపై శాసనసభాపతి ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్తనున్నట్లు విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. దీంతోపాటు ఆ శిలాఫలకాన్ని తొలగించి డీఈ పేరును జత చేసి తిరిగి ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సైబర్ నేరాలకు అడ్డాగా

వనపర్తి

- జల్సాలకు అలవాటుపడి సైబర్ నేరాలు
- అధిక ఆశ చూపి అమాయకులకు వల
- 31మందిని అరెస్టు చేసిన పోలీసులు

వనపర్తి జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓ చిన్న జిల్లా. గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉన్న ప్రాంతం. అలాంటి ప్రాంతం సైబర్ మోసాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. వినడానికి ఆశ్చర్యకరంగానే ఉన్నప్పట్టికీ ఇది నిజం. కొంత మంది చదువును మధ్యలో ఆపేసిన యువకులు

తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

హైదరాబాద్, (నినాదం):

తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు. తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్‌ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా.. బీజేపీ మాత్రం స్వార్థ పూరితంగా వ్యవహరించిందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటీ ఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండిరగ్ లో ఉన్నా కూడా కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలని కోరారు.

140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్

140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖాజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

75 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి బడ్జెట్ చూడలేదు

హైదరాబాద్, (నినాదం):

కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాతమనటానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడిరచారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండిరచే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్ – ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని... ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని.. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందన్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతో పాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది అని తెలిపారు. ఈ బడ్జెట్ రైతులకు వరమన్నారు. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం)

లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో పాటు జాతీయ పత్తి కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో పాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముందని వెల్లడిరచారు. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామమన్నారు. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందన్నారు. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్‌ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు.

బడ్జెట్‌లో తెలంగాణకు గుండుసున్నా

ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025–26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్

హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024–25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025–26కు అంచనా 6.3–6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్‌వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే–కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫెనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధిక సార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020–21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019–20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003–04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024–25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం

ఇచ్చాంమని స్పష్టం చేశారు.అలాగే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చామని.. పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. రూ.12 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ఉద్యోగులకు ఊరట కల్పించామన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెంపుతో మిడిల్ క్లాస్ వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.8 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఇప్పటి వరకు రూ.30 వేలు పన్ను కట్టేవారని.. ఇకపై ఏమి కట్టనక్కర్లేదని క్లారిటీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉన్నామని.. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్ని రకాల మార్పులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపర్చామన్నారు. ఈ బ్జడెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెరుగుతోన్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి, పంపిణికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. వేతన జీవులకు భారీ ఊరట కల్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటన చేశారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని వెల్లడిరచారు. దీనివల్ల అదనంగా కోటి మందికి పైగా ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఆదాయ పన్ను శ్లాబుల సవరణలతో ప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు రూ.30వేలు పన్ను కట్టేవారు. ఇకపై ఏమీ కట్టనక్కర్లేదు. అలాగే మిగతా శ్లాబుల్లో ఉన్నవారికీ ఊరట కల్పించాం. రూ.12 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటి మందికి పైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ వెల్లడిరచారు. 'ఆర్థికవ్యవస్థలోని ప్రతీ అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. ఖర్చు చేసే ప్రతీ రూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించాం. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడి సాయం,

IN THE OURT OF THE HONBLE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT COURT, AT: L.B.NAGAR

O.S. No. 727 OF 2022

BETWEEN:
Yada Sumathi
....PLAINTIFF
AND
Vuppala Nageshwer Rao & Others
...DEFENDANTS

To,
TEDLA PHANI,
S/o. Sri T.ANAND,
R/o Shanthi Nagar, Miryalaguda, Nalgonda Dist-508207.
---DEFENDANT No.17

Sir,
Please take notice that the above named plaintiff instituted the above Suit for partition and Declaration to declare the documents as null and void and not binding on her in respect of suit schedule A to C properties. The said suit is posted to 05-02-2025 for your appearance. Please make it convenient to appear before Hon'ble IV Addl. Senior Civil Judge, Ranga Reddy District at L.B.Nagar, either in person or through authorized agent on 05-02-2025 at 10.30 a.m. Otherwise the matter would be decided exparte.

(BY ORDER OF THE COURT)
K.N.Rao,
Advocate,
Office Chambers at 13-17-16, Sri Krishna Nagar Colony, Road No.2, Opp: Sri Gayathri College, Dilsukhnagar, Hyderabad – 60.
Counsel for Plaintiff

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పెద్దవంగర బ్రాంచి (20683), మహబూబాబాద్ జిల్లా.

స్వాధీనత ప్రకటన
(అనుబంధం-IV) (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

అకౌంట్ నెం: 62228641887

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెద్దవంగర బ్రాంచి (20683), మహబూబాబాద్ జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) నందలి సెక్షన్ 13(12) తో చదువుకోవలసిన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ గుగులోతు భీకునాయక్, తండ్రి: శ్రీరామ్,** R/o. రతిరామ్ తండా, నెల్లికుదురు గ్రామము మరియు మండలం, మహబూబాబాద్ జిల్లా-506368 వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **ది.22.11.2024 నాటికి రూ.2,20,215/-(అక్షరాల రెండు లక్షల ఇరవై వేల రెండు వందల పదిహేను రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చులు** సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.25-11-2024 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.**

ఋణగ్రహీతలు / హామీదారులు మొత్తం బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.27-01-2025 న** దిగువ పేర్కొన్న ఆస్తిని **సింబాలిక్ స్వాధీనత తీసుకోవడమైనదని** ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **ది.22.11.2024 నాటికి రూ.2,20,215/-(అక్షరాల రెండు లక్షల ఇరవై వే

ఆత్మీయ 'భరోసా' పనికి వెళితేనే...!

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 49,222 దరఖాస్తుల స్వీకరణ...
- ప్రతిష్టాత్మక పథకాల అమలు ప్రారంభం...
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 గ్రామాలు ఎంపిక...
- శనివారంతో ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ
- అర్హుల జాబితా కోసం ఎదురుచూపులు...

కోదాడ, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): రైతుభరోసా, ఇందిరమ్మ గృహాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి లబ్ధి దారుల వివరాలను ప్రకటించారు. అందుకు ముఖ్యంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము పొందాలంటే ముందుగా ఉపాధి పనులకు వెళ్లే కూలీలకు న ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయనున్నారు. సంవత్స రానికి ఒక్కొక్క కూలికి 12 వేల రూపాయలు అందజేయనున్నారు. ఈ పథకాన్ని అర్హులకు అందించేందుకు గాను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు తీసుకుంటుంది. ఈ పథకానికి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 49,422 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ జిల్లాలో 15,485 దరఖాస్తులు, సూర్యాపేట జిల్లాలో 22,186 దరఖాస్తులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11,551 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను విచారించి లబ్దిదారుల ఎంపిక చేయనున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీపథకం పనులకు వెళ్లిన వారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఆధార్ కార్డు అనుసంధానం కాని వారి వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. భూములు ఉన్న వారికి మాత్రం ఆత్మీయ భరోసా వర్తించదు. జాబ్ కార్డుతో ఆధార్ నెంబర్ లింక్ కానీ ఉపాధి హామీ కూలీల ఆధార్ బ్యాంకు ఖాతా ఐఎఫ్ఎస్సి మొబైల్ నెంబర్ లతోపాటు లబ్ధిదారుల్లో ఎవరైనా మరణించితే వారి వివరాలను తొలగించి ఆన్లైన్ నమోదు పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. నల్లగొండ జిల్లాలో 3,59,464 జాబ్ కార్డులో ఉండగా 7.64.232 మంది కూలీలు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 2,62,529 జాబ్ కార్డులు ఉండగా 5,70,964 మంది కూలీలు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,43,135 జాబ్ కార్డులు ఉండగా 2,63,438 మంది కూలీలు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి పనులకు వెళ్లిన కూలీలకు మాత్రమే ఆత్మీయ భరోసా వర్తిస్తుంది. సెంటు భూమి కూడా వ్యవసాయ కూలీలకు లేకుండా ఉండాలి. గుర్తించిన కూలీలకు మొదటి విడతగా 6000 వేల రూపాయలు ఆ తర్వాత మరో 6000 కూలీల ఖాతాల్లో జమ చేస్తారు. డిసెంబర్ 21 నుండి 24 వరకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లను గ్రామ సభలో చదివి వినిపించడంతో మా పేర్లు రాలేదని అంటూ పలు గ్రామ సభలలో ప్రజలు నిలదీయడంతో ప్రభుత్వం తిరిగి మరల దరఖాస్తులను చేపట్టింది. అధికారుల తప్పిదం కారణంగా అనేకమంది అనర్హతగా మిగిలి పోవడంతో తిరిగి మరలా వాళ్ళు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు ప్రక్రియ శనివారంతో ముగిసింది. ఇటీవల దరఖాస్తు చేసుకున్న పాత లిస్టుతో పాటు నూతనంగా అప్లై చేసుకున్న లిస్టును క్రోడీకరించి ఫైనలిస్టులో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

పట్టణాలలోనూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా...?

గ్రామాల్లో మాదిరిగానే పట్టణ ప్రాంతాల్లోనూ నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పట్టణాల్లోనూ భూమిలేని కూలీలు ఉన్నారని.. వారికి కూడా అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం.. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మున్సిపాలిటీల్లోని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలుచేయకపోవడాన్ని సవాల్ చేస్తూ నారాయణపేట జిల్లాకు చెందిన జి.శ్రీనివాస్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రామాల్లో మాదిరిగానే పట్టణాల్లోనూ పేదలకు ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై ఇంఛార్జ్ సీజే జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాల నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం (జనవరి 27) విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రభాకర్ వాదనలు వినిపిస్తూ.. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములు లేని నిరుపేద రైతు కూలీలకు ఆత్మీయ భరోసా పథకం కింద ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.12 వేలు సాయం అందిస్తున్నట్లు చెప్పారు. పట్టణ ప్రాంతాల్లోనూ భూమిలేని నిరుపేదలు ఉన్నారని.. ఈ పథకాన్ని మున్సిపాలిటీల్లోనూ అమలు చేయాలని కోరారు. ఈ అంశంపై ప్రభుత్వానికి ఈ నెల 16న వినతిపత్రం కూడా ఇచ్చినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏ ప్రభుత్వ పథకమైనా అర్హులకు అందాల్సిన అవసరం ఉందని.. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని కోరారు. పిటిషన్ తరఫు వాదనలు విన్న న్యాయస్థానం.. ఆత్మీయ భరోసాపై ఈ ఉత్తర్వుల కాపీతో ప్రభుత్వానికి మరోసారి వినతిపత్రం సమర్పించాలని ఆదేశించింది. ఈ అంశంపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని సైతం ఆదేశించింది. మరి ప్రభుత్వం పట్టణాలలో రైతు భరోసా ఏ ప్రాతిపదికన పరిగణలోకి తీసుకుంటుందో వేచి చూడాలి.

పాత స్కీమ్స్ అమలు... కొత్త వాటికి బ్రేక్...

ఈ నేపథ్యంలో మార్చి 8 వరకు ఇప్పటికే ప్రకటించిన స్కీమ్స్ను మాత్రమే అమలు చేయొచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు స్కీమ్లను ప్రారంభించింది. లబ్దిదారులకు నగదు బదిలీతోపాటు ఫుడ్ సెక్యూరిటీ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల శాంక్షన్ పత్రాలు అందచేసింది. ఇవి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగనున్నాయి.

మల్లాపూర్‌లో కలర్స్ థీమ్ పార్క్

- **ప్రారంభించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి**

మేడ్చల్ ప్రతినిధి,జనవరి1,(నినాదం న్యూస్): ఉప్పల్ నియోజక వర్గం మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ లో 3 కోట్ల నిధులతో కలర్స్ థీమ్ పార్క్ నిర్మాణం జరిగింది. శనివారం జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కలర్స్ థీమ్ పార్క్ ఆహ్లాదకరంగా బాగుందని అన్నారు. చిన్నారులు పెద్దలు కలిసి ఉదయం సాయంత్రం వేళలో పార్కులో సేద తీర్చని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా అవసరమైన చోట పార్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు ఉండటం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. ముందుండి పనులను ఎమ్మెల్యే చేపిస్తారని ఆమె ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను అభినందించారు. ప్రజలు పార్కులను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా నియోజకవర్గ పరిధిలోని అవసరమైన చోట పార్కులను రోడ్లను మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం కార్పొరేటర్ థీమ్ పార్క్ లో ఓపెన్ జిమ్, లైటింగ్ షో, వంటివి ఏర్పాటు చేయాలని పన్నాల దేవేందర్ రెడ్డి మేయర్ ను కోరారు. మేయర్ స్పందిస్తూ అధికారులు వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ప్రస్తుతం ఉన్న పార్కులో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన చెత్తను డంపింగ్ చేస్తూ ఉండేది. సూర్య నగర్ ఎస్సీ బస్తి, సుభాష్ నగర్,ఎన్ఎఫ్సీ నగర్ ఇతర కాలనీ వాసులతో పెద్దలతో కలిసి పోరాట అనంతరం ఇక్కడ పార్కును ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. థీమ్ పార్క్ నిర్వహణ కోసం కమిటీని వేసుకొని నడిపిస్తే బాగుంటుందన్నారు. మేయర్ ,డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే పార్కును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్, ఇంజనీరింగ్ అధికారులు మల్లాపూర్ డివిజన్ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

- **ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం**

వైరా, ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్): వైరా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్లో వ్యవసాయ రంగం లో ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్ల రూపాయలు ఫసల్ భీమా కు3 వేల కోట్ల రూపాయల కోత పడింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరా బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయి అంటూ ప్రసంగం చేశారు కానీ దేశం లో మూడు నాలుగు రాష్ట్రాల కు నిధులు కేటాయింపులు చేసి ఎక్కువ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తూ అన్యాయం చేశారు అని అన్నారు విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రం కు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగం కు ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరసింహారావు సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు కురుగుంట్ల శ్రీనివాసరావు పైడిపల్లి సాంబశివరావు పారుపల్లి శ్రీనాథ్ సంక్రాంతి పురుషోత్తం ఎస్ డి పాషా వడ్లమూడి మధు పాసంగులపాటి చలపతిరావు కామినేని రవి అమరనేని కృష్ణ సంక్రాంతి వినయ్ తదితరులు పాల్గొన్నారు

కేటీఆర్‌కు స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

చేవెళ్ల,ఫిబ్రవరి 01(నినాదం న్యూస్): శనివారం వికారాబాద్ జిల్లాలోని పూడూర్, పరిగి మండల పరిధిలో వివిధ కార్యక్రమాలకు హాజరవుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మండల పరిధి చిట్టపల్లి గేట్ వద్ద ఘన స్వాగతం పలికారు. జై కేసీఆర్.. జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్‌కు పూల ఒక్క అంజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయులు శేఖర్ రెడ్డి, విఘ్నేశ్ గౌడ్, కరుణాకర్‌రెడ్డి, కావలి శేఖర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బ్యాగరి సుదర్శన్, శేరి రాజు, అబ్దుల్ ఘని, రామస్వామి, వీరాజంనేయులు, పాండు, వీరస్వామి, ఎల్లన్న, ఈశ్వరయ్య, శివారెడ్డి, రాంప్రసాద్, మాధవ్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వెంటకయ్య, గాయత్రి గోపాలకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి

- **గాంధీభవన్ ప్రెస్‌మీట్‌లో జ్యోతి భీమ్ భరత్**

చేవెళ్ల, ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను వర్తింపచేసి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావు అధ్యక్షతన గాంధీ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీంభరత్ ప్రసంగిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు జనవరి 26 న ప్రారంభమయిన4 పతకాలురైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్క లబ్ధి దారులకి పతకాలు అందజేయాలని కోరారు అనంతరం రంగా రెడ్డి జిల్లా లోని చేవెళ్ల శేరిలింగంపల్లి నియోజకవర్గం యొక్క నూతన కమిటీలను ఎన్నుకున్నారు. అనంతరం వారి చేతుల నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ళ నియోజక వర్గం అధ్యక్షురాలు రమ్య శ్రీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పిసరి అనిత, మహేశ్వరం నియోజకవర్గ ప్రెసిడెంట్ సమత , షేర్ లింగం పల్లీ ప్రెసిడెంట్ చంద్రిక మరియు ఏ బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పెద్దవంగర బ్రాంచి (20683), మహబూబాబాద్ జిల్లా.

స్వాధీనత ప్రకటన

(అనుబంధం-IV) (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

అకౌంట్ నెం : 62247929097

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెద్దవంగర బ్రాంచి (20683), మహబూబాబాద్ జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) నందలి సెక్షన్ 13(12) తో చదువుకోవలసిన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి ధరావత్ కాంతమ్మ, భర్త: బిక్షం,** ఇంటి నెం.21-57, బంజారా నగర్, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా-506318. **హామీదారులు : (1) శ్రీ జాటోతు రవి, తండ్రి: లాలు,** R/o. గంట్లకుంట, కొడకండ్ల (మం), మహబూబాబాద్ జిల్లా -506318. **(2) శ్రీ ధరావత్ శశికుమార్, తండ్రి: బిక్షం,** ఇంటి నెం. 21-57, బంజారా నగర్, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **ది.22.11.2024 నాటికి రూ.18,01,864/-(అక్షరాల పద్దెనిమిది లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చులు** సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.25-11-2024** న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

ఋణగ్రహీతలు / హామీదారులు మొత్తం బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.27-01-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని **సింబాలిక్ స్వాధీనత తీసుకోవడమైనదని** ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **ది.22.11.2024 నాటికి రూ.18,01,864/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + ది.23.11.2024** తేదీ నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారము వడ్డీ + ఛార్జీలు మరియు వ్యయాలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెద్దవంగర బ్రాంచి (20683), మహబూబాబాద్ జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

శ్రీమతి ధరావత్ కాంతమ్మ, భర్త: బిక్షం పేరునగల ఆస్తి.
షెడ్యూలు ఆస్తి: 07-08-2012 తేదీగల దస్తావేజు నెం.6884/2012 ద్వారా శ్రీమతి ధరావత్ కాంతమ్మ, భర్త: బిక్షం పేరునగల ఆస్తి. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు గ్రామము మరియు మండలం, రేగూరి సర్వయ్య ఫంక్షన్ హాల్ దగ్గర, సర్వే నెం.218 నందు 242 చ॥గ॥ విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** 30'.0" ప్రతిపాదిత రోడ్డు; **పడమర:** ధారావత్ శశికుమార్ యొక్క స్థలము; **ఉత్తరం:** ధారావత్ శశికుమార్ యొక్క స్థలము; **దక్షిణం:** ధారావత్ శశికుమార్ యొక్క స్థలము.

తేది: 27-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: పెద్దవంగర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పెద్దవంగర బ్రాంచి (20683), మహబూబాబాద్ జిల్లా.

స్వాధీనత ప్రకటన

(అనుబంధం-IV) (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

అకౌంట్ నెం: 62281412682

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెద్దవంగర బ్రాంచి (20683), మహబూబాబాద్ జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) నందలి సెక్షన్ 13(12) తో చదువుకోవలసిన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి జాటోతు తార, భర్త: పూల్ సింగ్,** ఇంటి నెం.5-82/1, లొట్ట బంద తండా, చిన్నవంగర గ్రామము, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా. **హామీదారు: 1) శ్రీ జాటోతు పూల్ సింగ్, తండ్రి: జాటోతు ఆలు,** ఇంటి నెం.5-82/1, లొట్ట బంద తండా, చిన్నవంగర గ్రామము, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా. వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **ది.22.11.2024 నాటికి రూ.3,03,157/-(అక్షరాల మూడు లక్షల మూడు వేల నూట యాభై ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చులు** సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.25-11-2024** న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

ఋణగ్రహీతలు / హామీదారులు మొత్తం బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.27-01-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని **సింబాలిక్ స్వాధీనత తీసుకోవడమైనదని** ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **ది.22.11.2024 నాటికి రూ.16,47,163/-(అక్షరాల పదహారు లక్షల నలభై ఏడు వేల నూట అరవై మూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చులు** సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.25-11-2024** న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

ఋణగ్రహీతలు / హామీదారులు మొత్తం బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.27-01-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని **సింబాలిక్ స్వాధీనత తీసుకోవడమైనదని** ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **ది.22.11.2024 నాటికి రూ.16,47,163/-(అక్షరాల పదహారు లక్షల నలభై ఏడు వేల నూట అరవై మూడు రూపాయలు మాత్రమే) + ది.23.11.2024** తేదీ నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారము వడ్డీ + ఛార్జీలు మరియు వ్యయాలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెద్దవంగర బ్రాంచి (20683), మహబూబాబాద్ జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

శ్రీ యల్లంల కిష్టయ్య, తండ్రి: మునలయ్య పేరునగల ఆస్తి.
షెడ్యూలు ఆస్తి: దస్తావేజు నెం.2098/2006 ద్వారా శ్రీ యల్లంల కిష్టయ్య, తండ్రి: మునలయ్య పేరునగల ఆస్తి. మహబూబాబాద్ జిల్లా, తిరుమలగిరి మండలం, మల్లిపురం గ్రామము & గ్రామపంచాయతీ, రామవరం, కొడకొండ్ల మండలం, శ్రీనివాస నగర్, సర్వే నెం.252 & 253 నందు 100.00 చ॥గ॥ల విస్తీర్ణము గల ఓపెన్ ప్లాట్ నెం.C-252 కు సంబంధించిన యావదాస్తి. **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** ప్లాట్ నెం.C-251; **పడమర:** ప్లాట్ నెం.C-253; **ఉత్తరం:** B-33; **దక్షిణం:** 50 అ॥ ప్రతిపాదిత రోడ్డు.

తేది: 27-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: పెద్దవంగర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

MANAPPURAM HOME FINANCE LTD. మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN: U65923K12010PLC039179
యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

సవరణ

తేది : 01.02.2025న ఈ దిన పత్రికలో ప్రచురించిన అమ్మకం నోటీసుకు సంబంధించి **కరీంనగర్** బ్రాంచ్‌లోని **LAN MLAP0109005363** సంబంధించి సెమిటి విజయ & సెమిటి భరత్ కుమార్ లకు సంబంధించి రిజర్వు ధర మరియు ధరావత్తును **"2246512 & 561628"** లకు బదులుగా **రూ.26,46,513/- & రూ.6,61,628/-"** గా చదువుకోవలెను. నోటీసులోని ఇతర వివరములన్నియు యధాతథంగా ఉండును.

తేది : 02.02.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : కరీంనగర్ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తొర్రూరు-20246, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, పిన్-506163.

స్వాధీనత ప్రకటన

(అనుబంధం-IV) (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

A/C No.35554758362

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము

ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?

సంపాదకీయం

కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుమతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్ప ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాస్తిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్ధిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.

నేడు వసంత పంచమి

అక్షరాభ్యాసాలకు బాసర సిద్ధం

బాసర: మాఘమాసం మొదలైంది. ఈ నెలలోనే చదువుల తల్లి సరస్వతి పుట్టిన రోజు వచ్చింది. అయితే వసంతపంచమి కూడా ఏ తేదీ అన్న మీమాంస ఏర్పడిరది. ఈ ఏడాది వసంత పంచమి ఫిబ్రవరి2వ తేది వచ్చింది. ఆ రోజును వసంత పంచమి అంటారు. హిందూ మతానికి చెందిన చదువుకునే పిల్లలు వసంతపంచమి రోజు సరస్వతి దేవిని పూజిస్తారు. కొత్తగా చదువులోకి అడుగుపేట్టేవారికి ఆరోజు అక్షరాభ్యాసం చేయిస్తారు. ఇందుకోసం ప్రసిద్ద పుణ్యక్షేత్రం బాసరలో భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం 5వ తిధిన వసంత పంచమి జరుపుకుంటాం. క్రోధినామ సంవత్సరంలో వసంత పంచమి ఘనంగా జరుపుకుంటున్నారు. సరస్వతీదేవిని విశేషంగా పూజించి, ప్రత్యేకంగా నైవేద్యాలను సమర్పించి, పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, వారు ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటారు. ధృక్ పంచాంగం ప్రకారం .. ఫిబ్రవరి 2 ఆదివారం మధ్యాహ్నం నుంచి పంచమి తిథి మొదలైంది.. ఫిబ్రవరి 3 సోమవారం ఉదయం 10.15 వరకు మాత్రమే ఉంది. సూర్యోదయానికి తిథి పరిగణలోకి తీసుకుంటాం కాబట్టి..వసంతపంచమి ఫిబ్రవరి 3 సోమవారమే జరుపుకోవాలని కొందరి వాదన. అక్షరాభ్యాసాలు నిర్వహించేవారు, ప్రత్యేక పూజలు చేసేవారు ఫిబ్రవరి 3 వతేది ఉదయం పది గంటల లోపే ముగించుకోవాలని పండితులు సూచిస్తున్నారు. వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే విద్యాంతులు అవుతారని భక్తుల నమ్మకం. అందుకే వసంత పంచమి ఘడియల్లో అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు. ఆరోజు సరస్వతి దేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీ దేవి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. . ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు

బీహార్ ఎన్నికల కోసం బడ్జెట్ ఇంధనం

ప్రత్యే దృష్టితో వరాలు కురిపించిన నిర్మలమ్మ - బడ్జెట్‌లో పలు పథకాలు ప్రకటించిన కేంద్రమంత్రి

న్యూఢిల్లీ, (నినాదం):
ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అక్కడ ప్రస్తుతం నితీశ్ కుమార్ నేతృత్వంతోని ఎన్‌డిఎ సర్కార్ ఉంది. అక్కడ మరోమారు అధికారం కోసం ఎన్‌డిఎ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం బీహార్‌లో జేడీయూతో కలిసి బీజేపీ అధికారాన్ని పంచుకుంటోంది. అలాగే కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ కీలక భాగస్వామి. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలనే డిమాండ్‌ను పక్కన పెట్టిన కేంద్రం.. బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. బీహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో బీహార్‌పై బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారు. తాజా బడ్జెట్‌లో బీహార్‌కు ప్రత్యేక కేటాయింపులు చేశారు. బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించారు. మఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం ఈ బోర్డు పని చేయబోతోంది. అలాగే బీహార్‌లోని మిథిలాంచల్ ప్రాంతంలో యూఖై వేల ఎకరాలకు ప్రయోజనం చేకూర్చే వెస్టర్న్ కోసి కేనాల్‌కు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఇక, బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. అలాగే ఐఐటీ పట్నాను కూడా విస్తరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మద్దతు ఇచ్చేందుకు బీహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్రంలో ఎన్డీయే కూటమిలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా బిహార్ పై వరాల జల్లు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న ఆ రాష్ట్రానికి వార్షిక పద్దులో ప్రత్యేక స్థానం దక్కింది. 'బిహార్‌లో ఏర్పాటుచేయనున్న మఖానా బోర్డు ద్వారా వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడనున్నాయి. దీనికింద రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందేలా బోర్డ్ చూస్తుంది' అని మంత్రి వెల్లడిరచారు. పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఆ దిశగా బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. బిహార్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. దీనిద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మరింత మద్దతు అందనుంది. బిహార్‌కు ప్రత్యేక హోదా సాధ్యం కాదని తేల్చిచెప్పిన కేంద్రం.. ఎన్నికల ముందు ఇలా వరాల జల్లు కురిపించింది. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల తర్వాత జులైలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో కూడా రహదారుల అభివృద్ధి, గంగానది రెండు లైన్ల వంతెన

నిర్మాణం, విద్యుదుత్పత్తి కేంద్రం వంటి పలు ఆర్థిక వరాలు ఇచ్చింది.

మౌళిక వసతులు బావుంటేనే రాష్ట్ర అభివృద్ధి

హైదరాబాద్, (నినాదం):
మౌళిక వసతులు బావుంటేనే రాష్ట్ర అభివృద్ధి బాట పడుతుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అటవీ అనుమతులు లేక పెండింగ్ లో ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని నూతనంగా నియమితులైన ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. ఈ రహదారుల పనుల్లో వేగం పెంచి ప్రగతి చూపిస్తేనే మరిన్ని నిధులు ప్రభుత్వం నుండి సాధించవచ్చని అధికారులకు తేల్చిచెప్పారు. రహదారులు, భవనాల శాఖకు ప్రజలతో ప్రత్యేక్ష సంబంధం ఉంటుందని రోడ్లు బాగ లేకపోతే ప్రజలు ఇబ్బంది పడతారని, అందుకే మీరంత కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు.ఐదుగురు సీఈలకు ఆర్ అండ్‌బీ శాఖలోని వివిధ విభాగాలకు బాధ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం జీ.ఓ.ఆర్టీ నెంబర్ 40 ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. వీరిలో ఎస్. తిరుమల అడ్మినిస్ట్రేషన్, టి జయభారతి సీఈ గా, టీ. రాజేశ్వర్ రెడ్డి రైల్వే సేఫ్టీ వర్క్స్, సిఆర్ఐఎఫ్, జి. చిన్న పుల్లదాసు కి మెంబర్ ఆఫ్ కమీషనరేట్ ఆఫ్ టెండర్స్, డి. శ్యామ్ కుమార్, రూరల్ రోడ్స్, ఎస్సీ ఎస్డీఎఫ్, ఎస్టీ ఎస్డీఎఫ్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆర్ అండ్ బీ శాఖలో ఐదుగురు సీఈ లకు వారి విభాగాలను కేటాయిస్తూ జీ.ఓ. విడుదలైన నేపథ్యంలో ఐదుగురు చీఫ్ ఇంజనీర్ల (సీఈ)తో మంత్రి కోమటి రెడ్డి తన నివాసంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో వెంటనే సంబంధిత రోడ్లను గుర్తించడం, వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఈ డి. శ్యామ్ కుమార్ ను మంత్రి ఆదేశించారు. అంతేకాకుండా అడ్మిన్ సీఈ గా ఎస్. తిరుమల, మెంబర్ ఆఫ్ కమీషనరేట్ ఆఫ్ టెండర్స్ సీఈ జి. చిన్న పుల్లదాసు లు మరింత కష్టపడి పనిచేసి రోడ్లు భవనాల శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. అంతేకాకుండా బాధ్యతలు స్వీకరించిన ప్రతీ సీఈ తమకు కేటాయించిన విభాగంలో సంపూర్ణంగా అధ్యయనం చేసి సమగ్ర రిపోర్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి

వరంగల్, (నినాదం):
ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుంచి నెలాఖరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలు నిర్వహించారు. ఇందులో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించామన్నారు. ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు ఉన్నారని తెలిపారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించామన్నారు. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు నమోదు చేసినట్లు వివరాలను వెల్లడించారు. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ

వికారాబాద్ : కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు రేవంత్ రెడ్డి. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు.. ఇక ఆగుతలేడు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యా నాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. మా భూములు మాకే కావాలని ఇవాళ లగచర్లలో గిరిజన రైతులు కొట్లాడుతున్నాం అంటే మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఇంకో నాలుగేండ్లకు ఎన్నికలు వచ్చినప్పుడు మీ దయ ఎవరికి ఉంటే వాళ్లు గెలుస్తారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు కామన్. ఇవాళ రాష్ట్రం ఏర్పడ్డాక 10 ఏండ్లు పాలించం. కేసీఆర్ చంటి పిల్లను సాదుకున్నట్లు తెలంగాణను సాదుకున్నాం.. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపాం. తండాలను గ్రామపంచాయతీలు చేశాం. కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. పరిపాలన ఫలాలు మీ ముంగిటకు రావాలని వికేంద్రీకరణ చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు అద్భుతంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు తీసుకెళ్లాం. రైతుబంధు లాంటి కార్యక్రమం దేశంలో ఎవరూ అమలు చయలేదు. ఓట్ల కోసం మేనిఫెస్టోలో పెట్టకపోయినప్పటికీ.. రూ. 73 వేల కోట్లు రైతు బంధురూపంలో, రూ. 28 వేల కోట్లు రుణమాఫీ రెండు దఫాలుగా చేశాం. నాట్లేసే సమయంలో రైతుబంధు నిధులు వేసేటోళ్లం. అప్పుడు టింగ్ టింగ్ మని చప్పుడు వచ్చేది.. ఇప్పుడు టకీటకీ అని వస్తాయని రేవంత్ రెడ్డి అంటున్నడు. కానీ పైసలు ఎవరికీ పడలేదు. తులం బంగారం, రూ. 2500, స్కూటీలు, స్కాలర్ షిప్స్, రైతుబంధు, ఆఖరికి సఫాయి సిబ్బందికి పైసలు పడట్లేదు అని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదు. కానీ మనకు సంస్కారం ఉంది కాబట్టి ఆయనలా మాట్లాడం. కేసీఆర్ నువ్వు కొట్టుడు కాదు.. కట్టె లేకుండా నిలబడు అంటున్నడు. సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడు. కేసీఆర్ నిలబడడం కాదు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దేశం ముందు సమున్నంగా నిలబెట్టిండు.. కేసీఆర్ కట్టె లేకుండా నిలబడుతడు.. రేవంత్ రెడ్డి కమిషన్ తీసుకోకుండా ప్రభుత్వాన్ని నడుపు దమ్ముంటే అని కేటీఆర్ సవాల్ విసిరారు. కేసీఆర్ కొడితే ఏట్ల ఉంటదో.. నీ పాత గురువు, ఇప్పుడు నీ గురువు తల్లిని అడుగు. కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు. కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ.. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయితే ఆగతలేడు.

ప్రభుత్వ నిబంధనలు

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఇసుక క్వారీల్లో అకస్మిక తనిఖీ - మైనింగ్ కమిషనర్ శశాంక

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్ ఫిబ్రవరి 1, (నినాదం న్యూస్):
ఇసుక క్వారీల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగించి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మైనింగ్ కమిషనర్ శశాంక అధికారులను హెచ్చరించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక తీసే విధానం, గోదావరి నుండి ఇసుక డంపింగ్, లారీల్లో లోడింగ్ విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరినది నుంచి ఇసుక తీసే ప్రాంతాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. గోదావరినది నుంచి ఇసుకను ఎన్ని మీటర్ల లోతు నుండి బయటకి తీస్తున్నారని, లారీలలో ఏ విధంగా లోడు చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. 2.6 టన్నుల బకెట్ ద్వారా లారీ కెపాసిటీని బట్టి లోడు చేస్తామని అధికారులు తెలిపారు. అనంతరం వే బ్రిడ్జ్ కాంటా వద్దకు వచ్చి లారీల తూకాన్ని చూశారు.

అంతా బాగానే ఉంది...

మనం ఉన్నంత సేపు అంతా బాగానే ఉంటుందని మనం వెళ్ళిన తర్వాత అంతా వారి ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తారని టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో చర్చించటం గమనార్హం.

ముందుగానే అప్రమత్తమైన టీజీఎండిసి...

రాష్ట్ర అధికారుల బృందం ఇసుక క్వారీల్లో తనిఖీకి వస్తుందన్న విషయం తెలుసుకున్న టీజీఎండిసి అధికారులు ఇసుక క్వారీల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా యజమానులతో కలిసి అప్రమత్తమయ్యారు. లోడింగ్ ఛార్జ్, ఎక్స్ట్రా బకెట్, లాంటివి జరగకుండా అంత ప్రభుత్వ నిబంధనలకు లోబడే క్వారీలు నడుస్తున్నట్లు వ్యవహరించటం పట్ల పలు విమర్శలు వ్యక్తమయ్యాయి.

లారీ డ్రైవర్లతో మాట మంతి...

క్వారీల్లోకి ఇసుక తీసుకు వెళ్లడానికి వచ్చిన లారీ డ్రైవర్లతో మాట్లాడుతూ మీరు ఏ విధంగా ఇసుకను తీసుకెళ్తున్నారని లారీల బాడీలను కంపెనీ నుంచి వచ్చిన దానికంటే అధికంగా ఎందుకు పెంచారని అధిక లోడు తీసుకెళ్తున్నారా? అంటూ ప్రశ్నించారు. ఆయన వెంట టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మైనింగ్ ఏడి జయరాజ్, తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, టి జి ఎం డి సి పిఓ తారక్, తో పాటు పలువురు జిల్లా మండల స్థాయి అధికారులు ఉన్నారు.

బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

హైదరాబాద్: దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేంద్ర జీడీపీకి 5.1

శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

తిరుమల కోటా దర్శనాల్లో మార్పు

- 4న రథసప్తమి వేడుకలు
- 4వ తేదీ జరిగే దర్శనాలను 11వ తేదీకి మార్పు

తిరుమల, ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : తిరుపతి భక్తులకు దర్శనాన్ని సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా అందిస్తోన్న స్థానిక కోటా కూడా ఎంతో కీలకమని చెప్పవచ్చు. ఈ కోటా ద్వారా ప్రతి నెలలో మొదటి మంగళవారం భక్తులు తిరుమల, తిరుపతిలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించవచ్చు. అయితే ఈనెలలో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్టు టీటీడీ ప్రకటించింది. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేదీన రథసప్తమి పర్వదినం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కోటా దర్శనాలు మార్చడమైనది. గతంలో జరగాల్సిన 4వ తేదీన జరిగే దర్శనాలను 11వ తేదీ, రెండో మంగళవారానికి పొడిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ ఈ మార్పులను చేయడం జరిగింది. తాజా మార్పుల ప్రకారం తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియం ద్వారా 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. ఈ టోకెన్లను భక్తులు 9వ తేదీన తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. భక్తులు ఈ మార్పు గురించి ముందుగానే తెలియజేసినట్లుగా టోకెన్లు పొందేందుకు మరిన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా టీటీడీ సూచిస్తోంది. భక్తులు తమ స్థానిక కోటా దర్శనం కోసం తిరుమల లేదా తిరుపతిలోని ప్రత్యేకమైన కేంద్రాల్లో 9వ తేదీ ఆదివారం టోకెన్లను పొందవచ్చు. జారీ చేయబడ్డ టోకెన్లు మాత్రమే తగిన సదుపాయాలను కలిగి ఉంటాయి. భక్తులు ఈ మార్పులపై అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, తమ దర్శనాలను సకాలంలో పూర్తి చేయడానికి ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ విధంగా టీటీడీ తిరుమల, తిరుపతి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటోంది.

మోదీ మార్క్ వికసిత భారత్ బడ్జెట్

- లంకా దినకర్ కితాబు

అమరావతి,ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : ఇది వికసిత భారత్ మోడీ 3.0 సమర్పించిన 50 .65 లక్షల కోట్ల బడ్జెట్ అని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ అన్నారు. దేశ సమ్మిళిత అభివృద్ధిని నిర్దేశిరచే మోడీ మార్క్ పేద, మహిళ మధ్య తరగతి బడ్జెట్ అని తెలిపారు. వ్యక్తిగత ఆదాయం పన్ను 12 లక్షల వరకు మినహాయింపు, ఉద్యోగులకు 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలుపుకొని 12.75 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిందన్నారు. రెండు స్వయం నివాస గృహాల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చిందన్నారు. 36 రకాల లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌పైన డ్యూటీ మినహాయింపు ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు. మధ్యతరగతి వర్గాల వస్తు, సేవల వినియోగం వృద్ధి రేటు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ బ్జడెట్ అంత్యోదయ స్ఫూర్తితో రూపొందించిన వికసిత భారత్ బ్జడెట్ అని చెప్పుకొచ్చారు. అతి ఎక్కువసార్లు వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యక్తిగా నిర్మల సీతారామన్ రికార్డ్ సృష్టించారన్నారు. రూ.10.18 లక్షల కోట్ల మూలధన వ్యయంతో ఉత్పాదక ఆస్తుల కల్పనకు ఊతం ఇస్తుందన్నారు. గ్రామాలకు కుళాయిలు ద్వారా సురక్షిత త్రాగు నీరు కోసం జల్ జీవన్ మిషన్ 2028 వరకు పొడిగింపు ఆహ్వానించ తగ్గ అంశమన్నారు. అమరావతి కోసం రూ.15 వేల కోట్లు / పోలవరం నిర్మాణం కోసం రూ.12, 157 కోట్లు గత బ్జడెట్‌లో ప్రకటించిన నిధులు – ఖర్చు ఆధారితంగా ఈ సంవత్సరం విడుదల జరుగుతాయని తెలిపారు. ఈ బడ్జెట్లో రూ.5 ,936 కోట్లు కేటాయించడంపైన ప్రధాన మంత్రి మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజధానిలో 50 కిపైగా వివిధ కేంద్ర సంస్థల నిర్మాణం ఈ సంవత్సరంలో ప్రారంభం అవుతాయని లంకా దినకర్ పేర్కొన్నారు.

వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

- ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు
- ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఇన్‌కమ్ ట్యాక్స్
- బడ్జెట్‌పై చంద్రబాబు హర్షం

అమరావతి, ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్ ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బ్జడెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బ్జడెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బ్జడెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బ్జడెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బ్జడెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ మీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించింది. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బ్జడెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫార్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

బీచ్‌లో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం

విశాఖపట్నం, ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : అనారోగ్య కారణంగా ఆర్కే బీచ్ లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని జీవీఎంసీ లైఫ్ గార్డ్ కాపాడారని జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ వద్ద మత్స్య దర్శిని సమీప బీచ్‌లో విశాఖపట్నం ఎన్.ఎ.డి ప్రాంతానికి చెందిన నున్న చిట్టి బాబు (వయసు 72 సంవత్సరాలు) అనే వ్యక్తి అనారోగ్య రీత్యా ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని, అక్కడే విధులు నిర్వహిస్తున్న జీవీఎంసీ లైఫ్ గార్డ్ ఆనంద్, ధనరాజ్, అరవింద్, పోలి రాజు ఆయనను కాపాడినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో సిపిఆర్ చేసి పోలీసుల సహాయంతో చికిత్స కొరకు అంబులెన్స్ లో కేజీహెచ్ కు తరలించడం జరిగింది అని స్పోర్ట్స్ డైరెక్టర్ తెలిపారు.

వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్

- సమున్నత లక్ష్యం దిశగా బడ్జెట్ కేటాయింపులు
- ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి, ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ అవసరాలకంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనిపించిందన్నారు. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని గుర్తు చేశారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట కలిగించే అంశమన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయన్నారు. పీఎం ధన్ ధాన్య యోజన పథకం ద్వారా వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు గిడ్డంగుల నిర్మాణానికి, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, రుణ సదుపాయాల ద్వారా రైతులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచడం స్వాగతించదగ్గ అంశమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగించారని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం వల్ల రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న ఆ ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3,295 కోట్లు కేటాయించడం ద్వారా ఎలాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందని తెలిపారు.

నిధులు ఇవ్వనివారే పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటు

- శాప్ ఛైర్మన్ రవి నాయుడు

అమరావతి, ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : గతంలో వైసీపీ నేతలు ఫీజు రీయింబర్స్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకుండా, ఇప్పుడు పోరుబాట పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటని శాప్ ఛైర్మన్ రవి నాయుడు విమర్శించారు. శనివారం కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలోని డీఎస్ఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఈ అంశాన్ని రాజకీయంగా వినియోగించుకుని ప్రజల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ పథకం ద్వారా ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని జగన్ తన ప్రభుత్వంలో నీరు గార్చారని రవి నాయుడు అన్నారు. వారి వల్ల అనేక మంది విద్యార్థులు డబ్బులు కట్టలేదని, వారికి సంబంధించిన రెండు లక్షల సర్టిఫికెట్లు ఇంకా కాలేజీల్లోనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అవుతుందని, విద్యార్థులు వైసీపీ నేతల డైవర్షన్ పాలిటిక్స్ నమ్మోద్దని సూచించారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ. 119 కోట్ల స్కాం జరిగిందని పేర్కొన్న రవి నాయుడు, దీనిపై సీబీఐ ఎంక్వైరీ జరపాలని కోరారు. "మాజీ మంత్రి రోజా, మాజీ షాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, చివరికి జగన్ పై కూడా చర్యలు తీసుకోవాలి" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నారైలు ఏపీ క్రీడాకారులను దత్తత తీసుకోవాలని రవి నాయుడు అభ్యర్థించారు. మీకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక గౌరవం ఇస్తుందని ఆయన అన్నారు. ఈ క్రమంలో క్రీడాకారుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో చేస్తున్న పథకాలను వివరించారు. కర్నూలులో రెండు క్రీడా సముదాయాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. "క్రీడాకారులకు ఒక్కో జిల్లాకు ఒక్కోరకం డ్రెస్ కోడ్‌లతో దుస్తులు, ఖర్చులకు ప్రభుత్వం డబ్బులు ఇస్తోంది. మంత్రి నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రవి నాయుడు అన్నారు.

దేశాభివృద్ధి ప్రోత్సహించేలా బడ్జెట్

- సీఐఐ ఛైర్మన్ డీవీ రవీంద్రనాథ్

అమరావతి, ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : కేంద్ర బడ్జెట్ 2025పై కాన్ఫిడిరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ స్పందించింది. బడ్జెట్‌లో చాలా అంశాలు దేశానికి ప్రోత్సాహకంగా ఉందని సీఐఐ ఛైర్మన్ డీవీ రవీంద్రనాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ న్యూ ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు మిడిల్ క్లాస్‌కు ఉపయోగపడుతుందని.. ఇది పెద్ద విప్లవమే అని చెప్పాలన్నారు. 12 లక్షల వరకూ ఇన్‌కమ్‌ట్యాక్స్ లేకపోవడం చాలా మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. టీడీఎస్ సీనియర్ సిటిజన్స్‌కు 2.5 నుంచి 6లక్షలకు పెంచారని డీవీ రవీంద్రనాథ్ తెలిపారు. బడ్జెట్ వ్యవసాయ రంగానికి గొప్ప ఊతం ఇచ్చేలా ఉందని సీఐఐ మాజీ ఛైర్మన్ లక్ష్మీప్రసాద్ అన్నారు. గ్రామాల్లో మహిళలకు ఉపాధి కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. పప్పుధాన్యాలలో ఆత్మనిర్భర్‌గా మారేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆయిల్ సీడ్స్‌ను ప్రోత్సహించేలా చర్యలు ఉన్నాయన్నారు. బిహార్‌లో మఖానా బోర్డు పెట్టాలని నిర్ణయించారని అది మంచి పరిణామ మని తెలిపారు. కాటన్ విషయంలో ఇంపోర్టులు తగ్గించి లోకల్‌గా హైఈల్డింగ్ వెరైటీలు తేవాలని మేజర్ ఫండింగ్ చేస్తున్నారన్నారు. చేపలు, రొయ్యల ఎక్సపోర్టుకు ఐదేళ్ల మిషన్ ఇచ్చారని తెలిపారు. ఈ రంగంలో 60 వేల కోట్ల వరకూ ఎక్స్‌పోర్టు రీచ్ అయ్యే వరకూ ఎంకరేజ్ చేస్తామన్నారని చెప్పారు. కిషాన్ క్రెడిట్ కార్డులకు 3 లక్షల నుంచి 5 లక్షలు వరకూ పెంచారన్నారు. యూరియా దిగుమతిని తగ్గించి ఇక్కడే ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. 10 లక్షల వెరైటీలతో జీన్ బ్యాంకు ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం చాలా మంచిదన్నారు. ఇది బయోటెక్నాలజీకి సంభందించి మంచి నిర్ణయమని లక్ష్మీ ప్రసాద్ వెల్లడించారు. ఎంఎస్ఎంఈ లో రెండు అంశాలను ప్రధానంగా కవర్ చేశారని మాజీ సీఐఐ ఛైర్మన్ డి.రామకృష్ణ అన్నారు. స్టార్టప్‌కు క్రెడిట్ గ్యారెంటీ స్కీం, లోన్స్ విషయంలో సానుకూలంగా ఉన్నారన్నారు. ఫుట్ వేర్, టాయిస్, ఫుడ్ వంటివి అభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీలు అంతర్జాతీయ స్థాయిలో తెస్తామనడం మంచిదే అని చెప్పారు. ఏఐని అగ్రికల్చ ర్, హెల్త్‌లలో ఎలా అప్లై చేయాలని అనే ప్లాన్ ఉన్నట్టు చెప్పార న్నారు. అయితే ఈ సారి బడ్జెట్ మొత్తంగా కాస్తా డిసప్పాయింట్‌మెంట్ ఉందన్నారు. 40 శాతం యువతకు ఉద్యోగాలు లేవని.. వారికి స్కిల్ పెంచి మెయిన్ స్ట్రీంలోకి తేవాలి అనేది ముఖ్యమన్నారు. ఎయిర్ పోర్టులు పెంచడంతో పాటు ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైనా మాట్లాడడం మంచిదే అని రామకృష్ణ పేర్కొన్నారు.

విద్యార్థులతో కారు కడిగించిన టీచర్

- విచారణ చేపట్టిన అధికారులు.. తల్లిదండ్రుల ఆగ్రహం

అమరావతి, ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : ముగ్గురు విద్యార్థులతో ఓ ఉపాధ్యాయురాలు తన కారును కడిగించిన సంఘటన రాజమండ్రి జిల్లా రంగంపేట మండలంలోని వెంకటాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. ఈ విషయం తెలిసిన విద్యాశాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. పైగా స్థానిక ప్రభుత్వ అధికారులు కూడా ఈ విషయంపై స్పందించారు. ఈ సంఘటన గురించి విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాలలు.. విద్యార్థుల భద్రతకే ప్రాధాన్యతనిచ్చే స్థలాలుగా ఉండాలని పేర్కొన్నారు. చట్టాల ప్రకారం ఉపాధ్యాయులైనా సరే, విద్యార్థుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పని చేయించే ఏ విధానమైనా కూడా విద్యార్థుల విషయంలో అనుకూలంగా ఉండాలన్నారు. ఒకవేళ విద్యార్థులపై పని ఒత్తిడి తీసుకొస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు ఈ సంఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా, బుద్ధులు చెప్పాల్సిన టీచర్లు, ఇలా విద్యార్థులతో పనులు చేయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పనులు చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో పిల్లల సంరక్షణ బాధ్యత ఎలా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాలకార్మిక చట్టం ప్రకారం, 14 సంవత్సరాల వయస్సులోపు చిన్న పిల్లలు పనుల్లో పాల్గొనడం నిషేధించబడింది. ఇది విద్యార్థులను అనవసరంగా పనిలో బలవంతం చేయడాన్ని అరికట్టడానికి రూపొందించబడింది. 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విద్యార్థులందరూ పాఠశాలలో చదువు, ఆటలు ఇతర సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనాలని తెలుపుతుంది. ఈ చట్టం ప్రకారం విద్యార్థులను ప్రైవేట్ లేదా ప్రభుత్వ రంగంలో అనవసరమైన పనుల్లో బలవంతంగా పనిచేయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.

ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధం : మాజీ మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి, ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మీనమేషాలు లెక్క పెడుతున్న కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏపీ మాజీ మంత్రి, వైసీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోసాలతో చంద్రబాబు కాలం వెల్లబుచ్చుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కూటమిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడు నెలల కూటమి పాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు, మోసాలు, అక్రమ కేసులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని నాయకులకు పిలుపునిచ్చారు. త్వరలోనే వైఎస్ జగన్ ప్రజల్లోకి రానున్నారని వివరించారు. ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక ఇబ్బందులున్నా కూడా చెప్పిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించామని వివరించారు.

వాళ్లు సినిమాల్లో మాత్రమే హీరోలు

- పవన్ కల్యాణ్, బాలయ్యలపై ఓ రేంజ్‌లో రెచ్చిపోయిన కేతిరెడ్డి

ధర్మవరం, ఫిబ్రవరి1(నినాదం న్యూస్) : ఏపీ రాజకీయాలపై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ హీరోలకు మాత్రమే భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని అభిమానులు చెబుతున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. ధర్మవరంలో శనివారం నాడు కేతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హిందూపూర్‌లో కాబట్టి నందమూరి బాలకృష్ణ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. హిందూపూర్‌లో కాకుండా.. గుడివాడలో అయితే మూడుసార్లు గెలవలేరని తెలిపారు. సినిమా హీరోగా ఉన్న చిరంజీవి కూడా రెండు చోట్ల నిలబడితే.. తన సొంత నియోజకవర్గమైన పాలకొల్లులో ఓడిపోయారని గుర్తు చేశారు. తిరుపతిలో మాత్రమే గెలిచారని అన్నారు. రాష్ట్రంలో క్రౌడ్‌పుల్లర్స్, ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది జగన్, పవన్ కల్యాణ్ మాత్రమేనని కేతిరెడ్డి తెలిపారు. జగన్ అయినా.. పవన్ కల్యాణ్ అయినా వస్తే పది నిమిషాల్లోనే 10వేల మంది గుమ్మిగూడతారని పేర్కొన్నారు. వారి మీద ప్రేమతో వస్తారని తెలిపారు. అయితే జగన్‌కు రాజకీయంగా జనం వస్తారని.. పవన్ కల్యాణ్‌కు మాత్రం సినిమాల పరంగానే జనం వస్తారంటూ వివరించారు. అదే చంద్రబాబు లేదా టీడీపీ నాయకులు అయితే మీడియా మేనేజ్‌మెంట్ మాత్రమే చేస్తారని ఎద్దేవా చేశారు. కమల్ హాసన్ కంటే పవన్ కల్యాణ్ గొప్ప నటుడేమీ కాదని కేతిరెడ్డి విమర్శించారు. అయినప్పటికీ కమల్ హాసన్ ఎన్నికల్లో నిలబడితే ఓడిపోయారని చెప్పారు. తమిళ నటుడు విజయ్ కూడా పార్టీ పెట్టారని.. పాలిటిక్స్ అంత ఈజీ కాదని అన్నారు. వాళ్లు సినిమాల్లో మాత్రమే హీరోలు.. రియల్ లైఫ్‌లో కాదని వ్యాఖ్యానించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECCC (21018), జెపియన్ రోడ్డు, వరంగల్ సిటీ & జిల్లా.
తెలంగాణ రాష్ట్రం-506001, e-mail: sbi.21018@sbi.co.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECCC (21018), వరంగల్ జిల్లా నుండి ఈ దిగువ రుణగ్రహీతలు: శ్రీ ముక్కెర వేణుగోపాల్, తండ్రి: కొమురయ్య పొందిన రుణసౌకర్యాలకు సంబంధించిన Term loan A/c. No. 37042795197 అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, మీ రుణఖాతాలు నిరర్థక ఖాతాలు (NPA)గా వర్గీకరించబడినవని, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము బ్యాంకుకు చివరిగా తెలిసిన మీ చిరునామాలకు నోటీసులు జారీచేయడమైనది, కానీ అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. అందువలన ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు: శ్రీ ముక్కెర వేణుగోపాల్, తండ్రి: కొమురయ్య, ఫ్లాట్ నెం. 206, 2వ అంతస్తు, వైష్ణవి ప్రైడ్ అపార్ట్‌మెంట్, గోపాల్‌పూర్, హన్మకొండ-506001. ఇక్కడ కూడా: హెచ్.నెం.1-197/A, చింతగట్టు భీమారం, హసన్‌పర్తి మండలం, వరంగల్ జిల్లా-506015.

డిమాండ్ నోటీసు తేది: 24-01-2025	NPA యొక్క తేది: 12-01-2025

చెల్లించవలసిన బకాయి మొత్తము : ది.20-01-2025 నాటికి రూ.1,46,663/- (అక్షరాల ఒక లక్ష నలభై ఆరు వేల ఆరు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) + జమకూడని వడ్డీ మరియు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥

అమలుచేయవలసిన సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరాలు / ఆస్తుల వివరాలు:
కృష్ణా జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ యొక్క న్యాయపరిధిలో 13-04-2016 తేదీగల రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1990/2016 ప్రకారము శ్రీ ముక్కెర వేణుగోపాల్, తండ్రి: రాజ కొమరయ్య పేరునగల ఆస్తి. కవులూరు గ్రామము లిమిట్స్, కట్టుబడిపాలెం రెవెన్యూ గ్రామము, సర్వే నెం.76/2బి నందు 224 చ॥గ॥ విస్తీర్ణముగల ఓపెన్ ప్లాట్ నెం.199 కు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: 30'-0'' వెడల్పుగల రోడ్డు (38'-0''); పడమర: ప్లాట్ నెం.206 యొక్క ప్రదేశము (38'-0''); ఉత్తరం: గోపాలపురం కృష్ణమూర్తి లలిత యొక్క ప్లాట్ నెం.200 యొక్క ప్రదేశము (53'-0''); దక్షిణం: 30'-0'' వెడల్పుగల రోడ్డు (53'-0'').

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు / లేదా వారి హామీదారు (లు) ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు బకాయి మొత్తాన్ని చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది. ఒకవేళ ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసేలోపు మీరు బకాయి చెల్లించుటలో విఫలమైతే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారము నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం తదుపరి చర్య

యువతకు క్రీడలు ఎంతో ముఖ్యం

- హొరాహొరీగా వెల్నెస్ హాస్పిటల్స్ క్రికెట్ లీగ్
- బహుమతులు అందజేసిన డిసిపి అడ్మిన్ బస్వారెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) : యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని, క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని డిసిపి (అడ్మిన్)బస్వా రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు క్రికెట్ లీగ్ ను ఎండి సుమన్ గౌడ్, అసద్ ఖాన్, వివేక్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 24 టీమ్స్ పేర్లు నమోదు చేసుకున్నాయన్నారు. శనివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి (అడ్మిన్) బస్వా రెడ్డి విచ్చేశారు. క్రీడల్లో గెలుపొందిన విన్నర్ టీం తెలంగాణ యూనివర్సిటీ, రన్నర్ టీం చాణక్య డిగ్రీ కళాశాల నిర్మల్ టీం లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బస్వారెడ్డి మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని, క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వెల్నెస్ హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడ అంటే సెల్ ఫోన్ లో గేమ్స్ అవుతున్న ఈ తరుణంలో ఇలాంటి క్రీడ పోటీల వల్ల యువతలో దాగివున్న నైపుణ్యం బయటకు వస్తుందని, జిల్లాస్థాయిలో ఆడటం వల్ల,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయన్నారు. యువకులు కాబోయే భావి భారత పౌరులు అని, క్రీడల వల్ల పరిచయాలు పెరుగుతాయని, కులం మతం తేడా లేకుండా అందరం ఒక్కటే అని యూనిటీ గా ఉండి ఆడటం క్రీడ స్ఫూర్తి వల్ల వస్తుందన్నారు. ఇది దేశభక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. పరిష్కారం లేని సమస్య అంటూ ఉండదని యువత గమనించాలని, క్రీడ స్ఫూర్తి వల్ల ఉన్నతంగా ఎదుగుతామని, ఇది వ్యక్తి గతంగా కాకుండా దేశానికి ఉపయోగ పడుతుందని అన్నారు. హాస్పిటల్స్ లో డాక్టర్లు క్రీడలు ఆడాలని చెబుతారని, వెల్నెస్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. నిజామాబాద్ లో క్రికెట్ లీగ్ ను ఏర్పాటు చేసి నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, నిర్మల్ నుంచి వివిధ కళాశాలల నుంచి టీమ్స్ వచ్చేలా చొరవ చూపి,దిగ్విజయంగా పూర్తిచేసిన వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ను అభినందిస్తున్నామన్నారు. ఈ క్రీడలను ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగించాలని సూచించారు. హైదరాబాదులో వెల్నెస్ హాస్పిటల్ ఎన్నో వైద్య సేవలు అందిస్తుందని, నిజామాబాదులో ఏడవ బ్రాంచ్ ను ను ఏప్రిల్ లో ప్రారంభించడం జిల్లా ప్రజలకు సువర్ణ అవకాశమన్నారు.

విజయం సాధించిన తెలంగాణ యూనివర్సిటీ జట్టు

ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో నిర్మల్ కు చెందిన చాణక్య డిగ్రీ కాలేజ్, తెలంగాణ యూనివర్సిటీ జట్టులు తలపడగా మొదట టాస్ గెలిచిన తెలంగాణ యూనివర్సిటీ జట్టు ఫిల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చాణక్య డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 12 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 125 పరుగులు చేసింది. అనంతరం 126 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన తెలంగాణ యూనివర్సిటీ జట్టు చివరి ఓవర్ లో ఒక బంతి మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో ప్రతిభ కనబరిచిన మోసిన్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరిస్ ను మోసిన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఎం అర్ ఓ నాగర్జున, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్, క్లస్టర్ హెడ్ భార్గవ్,జిఎం మన్నె రాజేష్,,శ్రీధర్,నీల మహేష్,వెల్నెస్ హాస్పిటల్ సిబ్బంది,క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

5న రైతు సదస్సును విజయవంతం చేయండి

- చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) : ఎన్సీఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం తెరిపించి నడిపించాలని డిమాండ్ తో ఈనెల 5న నిర్వహించే రైతు సదస్సును విజయవంతం చేయాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్య నగర్ లో గల చెరుకు నాయకులు పోచారం సంతోష్ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సును జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంత రైతులకు ఇచ్చిన మాట ప్రకారం చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని అందుకు అసెంబ్లీలో సబ్ కమిటీ వేశారని, వేసిన సబ్ కమిటీ ఈ ప్రాంతంలో పర్యటించి పరిశీలించందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బిఆర్ఎస్ పార్టీ లాగా కాలయాపన చేయకుండా చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించేందుకు తగిన కృషి చేసి తగిన నిధులను కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ రైతు నాయకులు పోచారం సంతోష్, బి. లక్ష్మారెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, కొట్టే గంగాధర్, ఆర్. పృధ్వీరాజ్, పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయసు 60 నుండి 65 సంవత్సరాలకు పెంచడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ నగరంలోని దుబ్బా చౌరస్తాలో పీడీఎస్ యూ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం తమ ఇంటిని, తల్లిదండ్రులను కుటుంబాలను వదిలి ఉద్యోగాల కొరకు కష్టపడి చదువుతున్నారన్నారు. యూనివర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీ నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ఇప్పుడున్న ఉద్యోగుల, యూనివర్సిటీ టీచర్ల రిటైర్మెంట్ వయసు 60 నుండి 65 సంవత్సరాలు వరకు పెంచడం సిగ్గు చేటన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, యూనివర్సిటీలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు.అన్ని ప్రభుత్వ శాఖలోని ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 ఏళ్లకే పరిమితం చేయాలని, ఖాళీ పోస్టుల భర్తీ కోసం ఉద్యోగ క్యాలెండర్ ను ప్రకటించి, ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నగర నాయకులు నాగేష్, నజీర్, రేహాన్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గుండె భద్రంగా ఉంటేనే ఆరోగ్యం

- పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి ప్రసాద్ రావు
- కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి - నున్నా నాగేశ్వరరావు
- కాలుష్యం ద్వారా పెరుగుతున్న స్కిన్ ఎలర్జీలు
- ప్రముఖ చర్మ వ్యాదుల డాక్టర్ కందుల రాధిక రాణి..

ఖమ్మం, ఫిబ్రవరి 01(వినాదం న్యూస్): ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం కాపాడుకోవాలంటే ముందు అత్యంత కీలకమైన గుండె ఆరోగ్యకరంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిమ్స్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్, ప్రముఖ హార్ట్ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బోడిపూడి విజ్ఞాన కేంద్రం, మరియు సిపిఎం పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. మెడికల్ క్యాంపులో 200 మంది పేషెంట్లకు హార్ట్ కు సంబంధించిన ఈసీజీ ఉచితంగా తీయించి డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచనలు సలహాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హార్ట్ ఎటాక్ వస్తే ఖరీదైన ఆపరేషన్ గా భావించారని ఇప్పుడు ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ వైద్యం ద్వారా తక్కువ ఖర్చుతో ఆపరేషన్లు చేయడానికి వీలు ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ స్కిన్ డాక్టర్ కందుల రాధిక రాణి మాట్లాడుతూ సమాజం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చర్మ వ్యాదులు ఎదుర్కొనే వారి సంఖ్య బాగా పెరిగిందని, రానున్న కాలంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ చీకటి భారవి , డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ జి.రాజేష్, పార్టీ ఖమ్మం, పాలేరు డివిజన్ కార్యదర్శిలు వై.విక్రమ్, బండి రమేష్,నాయకులు వై.శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, ఎం సుబ్బారావు , అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, పగడాల నాగేశ్వరరావు, శ్రీదేవి , నర్రా రమేష్, శివనారాయణ, పామర్తి వాసు, కళ్యాణం నాగేశ్వరరావు , పి కృష్ణ రావు, పి వాసు , స్వామి, జె వెంకన్న బాబు, భద్రం, డి వీరబాబు, నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

ఖమ్మం, ఫిబ్రవరి 01(నినాదం న్యూస్): నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రభుత్వ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసి,పేద ప్రజలపై తీవ్ర భారాలు మోపి కార్పొరేట్లకు అనుకూలంగా కేవలం ఢిల్లీ, బీహార్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు,తెలంగాణకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎలాంటి కేటాయింపులు లేకుండా పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, మోడీ ప్రవేశపేట్టిన ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుండి సరిత క్లినిక్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం బిజెపి,మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ప్రజలకు అతి ముఖ్యమైన విద్య రంగానికి,వైద్య రంగానికి, ఉద్యోగాల కల్పనకు కావాల్సిన అధిక నిధులను కేటాయించలేదని,యల్.ఐ.సి లాంటి అనేక భీమా రంగ ప్రభుత్వ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం.వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాధినేని.రమేష్, యర్రా.శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు మెరుగు.సత్యనారాయణ, యం.ఏ.జబ్బార్,దొంగల.తిరుపతిరావు షేక్.మీరా,పిన్నిటీ.రమ్య, తాల్లపల్లి.కృష్ణ,సుధాకర్,త్రి టౌన్ కార్యదర్శి భూక్యా.శ్రీను,టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల.సుదర్శన్, వన్ టౌన్ కార్యదర్శి షేక్.నాగుల్ మీరా, అర్బన్ మండల కార్యదర్శి బత్తుల.ఉపేందర్ ,జిల్లా నాయకులు నైమునిస.బేగం, అమరావతి,కుమారి,చింతల.రమేష్, టీ.ప్రవీణ్,సదానందం,పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు సమగ్రంగా ఉండాలి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య
- డిజిటల్ క్రాప్ బుకింగ్ విధానాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

ఖమ్మం, ఫిబ్రవరి01(నినాదం న్యూస్): పంట నమోదు సమగ్రంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. రఘునాధపాలెం మండలం వి వెంకటాయపాలెం క్లస్టర్ గణేశ్వరం గ్రామంలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య డిజిటల్ క్రాప్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో, క్లస్టర్ స్థాయిలో పంటల నమోదు సమగ్రంగా ఉండాలని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రైతులు పండించిన పంటలు విక్రయాలకు ఈ పంట నమోదు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక యాప్ ద్వారా డిజిటల్ క్రాప్ నమోదు ఎలా నమోదు చేస్తుందన్నది పరిశీలించారు. అనంతరం రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న పంటలను ఆయన ఏఈఓ శిరిణ్మయితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న పై కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ పవన్, ప్రత్యూష, ఏఈవో శిరిణ్మయి, రైతులు పాల్గొన్నారు.

చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి

దమ్మపేట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): మండల పరిధిలోని జమిందార్ బంజర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. పామాయిల్ చెట్టు నుండి కింద పడి వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జమిందార్ బంజర్ గ్రామానికి చెందిన మొడియం రాంబాబు 38 రోజువారి కూలి పామాయిల్ గెల నరుకుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే శనివారం పామాయిల్ గెలలు నరికేందుకు గోపాలపురం గ్రామం వద్ద ఉన్న పామాయిల్ తోటలో పనికి వెళ్ళాడు. ఈ క్రమంలో చెట్టు ఎక్కి గెలలు నరుకుతుండగా అదుపుతప్పి కింద పడిపోయాడు. గమనించిన తోటి కూలీలు హుటాహుటిన హాస్పిటల్ కి తీసుకెళ్లగ అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

స్కూల్ బస్ ఢీకొని వ్యక్తి మృతి

వైరా, ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్): వైరా పోలీస్ స్టేషన్ వద్ద ప్రధాన రహదారి పక్కన ప్రైవేట్ స్కూలు బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు మృతుడు వైరా మండలం దాసాపురం గ్రామానికి చెందిన మోదుగు రవి (40)గా పోలీసులు గుర్తించారు పోలీస్ స్టేషన్ వద్ద ప్రధాన రహదారి పక్కన ఖాళీ స్థలంలో ప్రైవేటు స్కూల్ బస్సు నిలిపి ఉంచారు వైరా మండలం దాసాపురం గ్రామానికి చెందిన మోదుగు రవి అనే వ్యక్తి స్కూలు బస్సు పక్కన నిద్రిస్తుండగా బస్సు డ్రైవరు నిద్రిస్తున్న వ్యక్తిని గుర్తించకుండా బస్సును నడపటంతో వెనక టైర్లు క్రింద పడిపోయి మృతి చెందాడు ప్రమాద సంఘటన గురించి తెలుసుకున్న పోలీసులు ప్రమాద సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు మృతదేహానికి పంచినామా చేసి పోస్టుమార్టం కి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కేంద్ర బడ్జెట్ మధ్య తరగతికి వరాల జల్లు

- బిజెపి రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్ రావు

ఖమ్మం, ఫిబ్రవరి01(నినాదం న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా ఆశా జనకంగా ఉందని ఒకసారి బడ్జెట్ ని పరిశీలిస్తే మునుపెన్నడు లేని విధంగా దేశ అభివృద్ధే లక్ష్యంగా మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధికి బాటలు వేసినట్లు కనిపిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. మధ్యతరగతి ప్రజల కోసం 40వేల గృహాలు బడ్జెట్లో ప్రవేశ పెట్టడం, 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేకపోవడం, నగరాల అభివృద్ధి కొరకు అర్బన్ చాలెంజ్ ఫండ్ క్రింద లక్ష కోట్లు మంజూరు చేయడం, విద్యుత్ రంగంలో సంస్కరణలు, యువత లో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం, రైతులకు ఇచ్చే వడ్డీ రాయితీ 5లక్షలకు పెంచడం, కొత్తగా 117 ప్రాంతాలకు విమాన సర్వీసులు ఏర్పాటు చేయడం దానివల్ల దాదాపు 4కోట్ల మందికి విమాన సర్విస్ వెసులు బాటు కానుందని,క్యాన్సర్ బల్క్ డ్రగ్ తయారీకి పన్ను మినహాయింపు దానివల్ల తగ్గనున్న క్యాన్సర్ మరియు అరుదైన వ్యాధుల ఔషధాల ధరలు, 200 డే కేర్ క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు, పురాతన వ్రాత ప్రతుల సర్వే, డాక్యుమెంటేషన్ కొరకు జ్ఞాన భారతం, 2033 నాటికి ఐదు స్వదేశీ రియాక్టర్ల నిర్మాణం, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య భీమా ఇలా అనేక అంశాలు ఉన్నాయని ఈరోజు లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని వారు ఈ సందర్భంగా తెలియచేస్తూ సంతోషాన్ని వెలిబుచ్చారు.

పల్టీకొట్టిన ట్రాలీ ఆటో

- తప్పిన పెను ప్రమాదం

వైరా ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్): వైరా మండలం స్టేజీ పినపాక బ్రిడ్జి సమీపంలో కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో ప్రమాదవశాత్తు టైర్ పగలటంతో అదుపుతప్పి రోడ్డు పక్కన పంట పొలాల్లోకి దూసుకుని వెళ్లి పల్టీ కొట్టింది. ట్రాలీ ఆటో ముందు టైరు పేలిపోవడంతో వాహనాన్ని డ్రైవర్ కంట్రోల్ చేయలేక పోవడంతో రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది ట్రాలీ ఆటోలో ప్రయాణిస్తున్న11మంది మొక్కజొన్న కూలీల్లో ముగ్గురికి గాయాలు అయ్యాయి.వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని వ్యవసాయ కూలీలు ఊపిరి పీల్చుకున్నారు.

ఫేక్ యాప్‌లతో మోసగిస్తున్న ఇద్దరి అరెస్టు

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎంజిఐ- యాప్ ద్వారా ప్రజలను మోసగిస్తున్న ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఎసిపి రాజా వేంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎసిపి రాజా వేంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆన్ లైన్ యాప్ (ఎంజీఐ) ద్వార 12 మంది నుంచి రెండు లక్షల యాభై వేల రుపాయలు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ నార్త్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మయ్య ల అధ్వర్యంలో కేసులు నమోదు చేసి విచారణ చేపట్టగా నగరంలోని ముజాహిద్ నగర్ కు చెందిన ఫోటోగ్రఫీ పని చేసే షేక్ అమేర్ అలియాస్ ఖలీల్, భర్కత్ పురకు చెందిన డెలివరీ బాయ్ గా పని చేసే సయ్యద్ ఇమ్రాన్ ఆలీలను అదుపులోకి తీసుకోవడంతో కేసు కొలిక్కి వచ్చిందని ఎసిపి తెలిపారు. ఆన్‌లైన్‌లో డబ్బులు సంపాధించడం ఎలా అని టెలిగ్రాం యాప్ లో వెతుకుతుండగా (ఎంజిఐ) యాప్ ద్వారా పెట్టుబడులు పెట్టాలని షేక్ అమేర్ ముందుగా తెలుసుకున్నాడని, అతని ద్వారా సయ్యద్ ఇమ్రాన్ జాయిన్ అయ్యారని తెలిపారు. ఈ యాప్ ద్వార ఇద్దరు కొందరిని మెంబర్ లుగా చేర్పించారని దాని కోసం నగరంలోని ముజాహిద్ నగర్ హస్మీ కాలనీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించరన్నారు. దానికి యాప్ నిర్వాహకుల ద్వారా డబ్బులు పొందిన ఇద్దరు చాలా మంది చేత పెట్టుబడులు పెట్టించారని తెలిపారు. స్కానర్ ద్వారా పెట్టుబడులు పెట్టించి వాటిని మళ్లీ వెనక్కి తీసుకోకుండా ప్రీజ్ చేసేవారని, ఆపర్స్ డబ్బులు పొందాలంటే మళ్లీ పెమేంట్ చేయాలని మోసాలకు పాల్పడ్డరని తెలిపారు. ఎంజిఐ యాప్ పర్చువల్ యాప్ ఐపి అడ్రస్ కాలిఫోర్నియాలోని లాస్ ఎంజిల్స్ నుంచి ఆపరేట్ చేస్తున్నట్లు, భారత్ లో శాలి వర్మ ఆపరేట్ చేస్తున్నట్లు చేసి ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. ఎంజిఐ యాప్ లో ఒకరిని చేర్పించితే యాభై రూపాయల నుంచి 100 రూపాయలు లబ్ధి పొందుతారని మోసపూరితంగా రూ.80 వేల వరకు సంపాదించారని తెలిపారు. ఇద్దరు ఐదు నెలల కాలంలో యాప్ ద్వారా ప్రజలను మోసం చేయగా ప్రారంభధశలోనే ఇద్దరిని అరెస్టు చేసినట్టు ఎసిపి తెలిపారు.

గద్దర్ పేరు పెట్టి ఇంటికో తుపాకి ఇవ్వండి

- బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేష్

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): గద్దర్‌పై కాంగ్రెస్ పార్టీకి, సీయం రేవంత్ రెడ్డికి ప్రేమ ఉంటే సీయం ఆఫీస్ కు, గాంధి భవన్ కు పేరు పెట్టాలని ప్రభుత్వం ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లకు గద్దర్ పేరు పేట్టి ఇంటికో తుపాకి ఇవ్వండని బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వేంకటేష్ అన్నారు. జిల్లా బిజేపి కార్యలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో కాసం వేంకటేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ 77 వ జయంతి సంధర్భంగా బిజేపి కార్యలయం ఉన్న ప్రాంతానికి గద్దర్ పేరు పెడతామనడాన్ని ఖండించారు. గద్దర్ పై 21 కేసులు పెట్టిందేవరు అని ప్రశ్నించారు. గద్దర్ ఒక్కరే తెలంగాణ కోసం పోరాడలేదని చిన్న పిల్లాడినుంచి పండు ముదుసలి వరకు అందరు పోరాడరని గుర్తు చేశారు. ప్రజా గాయకుడు గద్దర్ ను జీవితాంతం అవమానించిన కాంగ్రెస్ పార్టి అరోపించారు. గద్దర్ పై రాజద్రోహం కేసు, ఉపా కేసు పెట్టింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ జాగీర్ కాదని అపార్టి ఇచ్చిన హమీల అమలు కోసం బిజేపి వెంటాడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు కాలం చెల్లింధని భవిష్యత్తు అంతా బిజేపి పార్టిదేనని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కులాచారీ దినేష్, న్యాలం రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నడ్డివిరిచిన కేంద్ర బడ్జెట్

నర్సంపేట, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పోరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, సీఐటీయు రాష్ట్ర నాయకురాలు కాసు మాదవి అన్నారు.ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని నిరసిస్తూ శనివారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద బడ్జెట్ పత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మూడు శోభన్ నాయక్, కాసు మాధవి మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు .ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు.దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ , దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరమన్నారు.పది సంవత్సరాలనుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నదని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వంలో. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు .ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందన్నారు.తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ

రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు.తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించిందన్నారు.. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని, ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారన్నారు.బిజేపీ పార్టీ తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని,నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని ఆరోపించారు.కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది.ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు.బిహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు .8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని, 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవన్నారు. తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితిఏమిటన్నారు.దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజసంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పుచ్చాకాయల కృష్ణ రెడ్డి,గడ్డమీద బాల కృష్ణ, కంది కొండ రాజు, శ్రీనివాస్ రెడ్డి బుర్రి ఆంజనేయులు, పిండి రాములు నర్సింహా రెడ్డి, సుధాకర్ ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న ఇప్ప సతీష్,సారయ్య,కార్నీక్ అనిల్ విలియం,నెర్రా మల్లయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహం చేసుకున్నవారి భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి

-తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుకుమార్

మంగపేట, ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్) : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో జరిగిన కుల దుహంకార హత్యను తెలంగాణ మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తుందని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు రాజమల్ల సుకుమార్ అన్నారు. మండల కేంద్రమైన మంగపేతలో స్థానిక విలేకర్లతో రాజమల్ల సుకుమార్ మాట్లాడుతూ దళితుడైన వడకోండ్ల కృష్ణ (మాల బంటి) గత ఐదు నెలల క్రితం బీసీ కులానికి చెందిన కోట్ల భార్గవి కులాంతర వివాహం చేసుకున్నారని అన్నారు. దీంతో తమ కుటుంబ పరువు పోయిందనే నెపంతో భార్గవి కుటుంబ సభ్యులు వడకోండ్ల కృష్ణను హత్య చేశారని, నిందితులపై గతంలో పలు కేసులున్నాయన్నారు. వీరిని నిందితులను అరెస్ట్ చేసి సరిపెట్టకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠిన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రాజమల్ల సుకుమార్ డిమాండ్ చేశారు. భార్గవికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు భద్రత కల్పించాలని, కృష్ణ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా కమిటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. చట్టాలు ఎన్ని వచ్చినా కులాంతర వివాహం చేసుకున్నవారిపై హత్యలు, దాడులు, బహిష్కరణలు జరుగుతున్నా ప్రభుత్వాలు, రక్షణ వ్యవస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కులాంతర వివాహం చేసుకున్నవారి కోసం ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు అన్యాయం

నర్సంపేట, ఫిబ్రవరి 1(నినాదం): కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాదెం శాంతి కుమార్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడారు.రాష్ట్రం లోని ఔటర్ రింగ్ రోడ్ విస్తరణ కోసం, మెట్రో ప్రాజెక్ట్ కోసం నిధులు కేటాయించక పోవడం బాధకరమన్నారు. దేశ జనాభా లో 78 శాతం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజానీకానికి అవసరం ఉన్న పథకాల ప్రస్తావన లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు లబ్ది చేకూరే విదంగా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు.పేద కుటుంబాలు అభివృద్ధి లోకి రావాలని సంఖల్పించిన మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయానికి ఆర్థిక పరమైన నిధులు కేటాయించారని గుర్తు చేశారు.సీతా రామన్ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణా పై సవతి తల్లి ప్రేమ చూపించినట్లున్నదని శాంతి కుమార్ తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం..

- బీహార్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కొరకే కేంద్ర బడ్జెట్
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

భూపాలపల్లి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): శనివారం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, బీజేపీ బీహార్ లో ఎన్నికల కోసమే బడ్జెట్ కేటాయింపులు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి వీడియోను మీడియాకు విడుదల చేశారు. తెలుగు మహిళ అయిన నిర్మలా సీతరామన్ కేంద్రంలో వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, తెలుగు వారి కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని అన్నారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టు జాతీయ హోదా, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నదని బీజేపీ వివక్ష చూపడం సరికాదన్నారు.

ప్రజలకు సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధం

-కురవి వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

-కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్న కిసాన్ పరివార్ సీఈఓ వివేక్

డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్): కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కురవి బస్టాండ్ ను పర్యవేక్షించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణ సహాయంగా బస్టాండ్ లో ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలు,ఫ్యాన్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు..కురవి వీరభద్ర స్వామి ఆలయా అభివృద్ధికి ఎల్లప్పుడు సహకరించడానికి ముందుంటానని, మహాశివరాత్రికి మా వంతు విరాళం సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామన్నారు.భక్తులకు ఇబ్బంది కలిగించకుండా ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా రోడ్డు, మంచినీటి,వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ బీమా నాయక్,సీనియర్ జర్నలిస్ట్ శీనన్న,కిసాన్ పరివార్ మండల కోఆర్డినేటర్ లు గుగులోత్ శివవర్మ నాయక్,విష్ణు నాయక్, ఎడెల్లి వెంకన్న,వెంకటేశ్వర్లు,గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ అభివృద్ధితో మూఢ నమ్మకాలకు స్వస్తి

-తహసీల్దార్ దండు శ్రీనివాస్

మహాముత్తారం ఫిబ్రవరి 1, (నినాదం న్యూస్): సైన్స్ అభివృద్ధి చెందుతేనే మూఢనమ్మకాలకు స్వస్తి పలకవచ్చని మహాముత్తారం తాహసిల్దార్ దండు శ్రీనివాస్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ లో జరిగిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కాంపిటీషన్లో తహసిల్దార్ దండు శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సైన్స్ పట్ల ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని తద్వారా అనేక అంశాలపై విజ్ఞానం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆకాంక్షించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్న సాహితి, అభిషేక్, శంకర్ లకు బహుమతులను ప్రధానం చేశారు ఈ విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగే ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని తెలిపారు. ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ అజ్మీర మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావుడియా ప్రకాష్, మీనాజీపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు బోడ సుమలత, ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ షరీఫ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు దేవ్ సింగ్, రాంసింగ్, అనిల్, శిరీష, జయ మధుకర్ రావు, రఘుపతి రెడ్డి, రజని లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా చలమల్ల జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 1(నినాదంన్యూస్): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మనాన్న అనాథ ఆశ్రమంలోని అనాథలకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. దామెర క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. అనంతరం చలమల్ల కేక్ కట్ చేశారు.

రాష్ట్రంలో కోదాడ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం

- కార్యకర్తలు,నాయకుల సమిష్టి కృషితోనే రాష్ట్రంలో కోదాడకు మొదటి స్థానం
- సభ్యత్వ నమోదుకు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెదేపా పార్టీ
- తెదేపా రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు

కోదాడ, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): తెదేపా కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషితోనే సభ్యత్వ నమోదులో కోదాడ నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెదేపా రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. శనివారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. 5193 సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రస్థాయిలో తాను రెండో స్థానంలో నిలవడం కార్యకర్తల కృషితోనే సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తితో అధిష్ఠానం నిర్ణయం మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలి అన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టగొమ్ములని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నాయకులంతా కష్టపడి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు దొడ్డ గురవయ్య, కొల్లు నరసయ్య, భయ్యా నారాయణ, పిట్టల శోభన్ బాబు, కొల్లు గురవయ్య, చాపల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఏటుకూరి సురేష్, కొల్లు సత్యనారాయణ, థామస్, రామ్మోహన్ రావు,హనుమంతరావు, శివ,బాబా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ మైసయ్య పై తప్పుడు ఆరోపణలు

- లక్షల్లో జరిగిన అవినీతిని నిరూపించాలి.
- అవినీతి ఆరోపణలు నిరూపించకుంటే చట్టపరంగా ముందుకు వెళ్తాము
- అధికార పార్టీ కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేస్తున్నారు
- అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మైసయ్య పై కొందరు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేశారని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు.మరిపెడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత నెల 23 వ తారీఖున ఉపాధి హామీ పనులపై గ్రామ సభలో సోషల్ ఆడిట్ ను నిర్వహించడం జరిగిందని సుమారు 24 లక్షల పని మంజూరు చేసినట్టు అధికారులు తెలిపారు.పనుల వివరాలను లబ్దిదారులకు ప్రభుత్వం చెల్లించిన కూలీ డబ్బులు అధికారులు అడిగి తెలుసుకున్న తర్వాతే గ్రామసభ లో ప్రతి ఒక్క లబ్ధిదారులు అంగీకరించిన తర్వాతనే గ్రామసభ ముగిసిందన్నారు.కొందరు అధికార పార్టీ నాయకులు లక్షల్లో అవినీతి జరిగిందంటూ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు అందజేశారని, లక్షల్లో జరిగిన అవినీతిని సాక్షా ఆధారాలతో నిరూపించాలని లేనిపక్షంలో అవినీతి ఆరోపణలు చేసిన వారిపై చట్టపరంగా ముందుకు వెళ్తామన్నారు.మరిపెడ మండలంలో జరిగిన సోషల్ ఆడిట్ లో జిల్లా అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ తో పాటు మిగిలిన అధికారులకు 12,000 జరిమానా విధించడం జరిగిందన్నారు..లక్షలో అవినీతి జరిగిందని చెప్పిన నాయకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఐనాల కృష్ణా,వంగూరి బాబు,ఆలేటి బాబు, ఐనాల మధు,ఐనాల రాజేష్,మహేష్, రాకేష్,బ్రహ్మం,నవీన్,నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 1(నినాదంన్యూస్): విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరం ఉండాలని నార్కోటిక్ సిఐ రాంప్రసాద్ అన్నారు. శనివారం అన్న మెమోరియల్ హైస్కూల్లో గంజాయి , మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ రాం ప్రసాద్ మాట్లాడుతూ బయటి వ్యక్తులు ఎవరు ఏమిచ్చిన గంజా,చాక్లెట్స్ మాదక ద్రవ్యాలు తీసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్‌కు అలవాటుపడితే జీవితం మొత్తం నాశనమవుతుందని, మంచి భవిష్యత్ అంధకారంలోకి పోతుందని అన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాలు తీసుకుంటే జరిగే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే వీడియో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మాదకదవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో చౌటుప్పల్ రూలర్ సీఐ మన్మధరావు , క్రైమ్ ఎస్ఐ యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు లబ్ధి చేకూరే పైప్‌లైన్ పనులకు గ్రీన్ సిగ్నల్

- అధికారులతో మాట్లాడి రైతుల సమస్యకు వెంటనే పరిష్కారం

చౌటుప్పల్, ఫిబ్రవరి1(నినాదం న్యూస్): మండలంలోని లక్కారం గ్రామ రెవెన్యూ పరిధిలో 600 మంది రైతులకు చెందిన సుమారు 3000 ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసే దిశగా కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే రాజ్‌గోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాదులోని తన నివాసంలో కలిసిన లక్కారం గ్రామ రైతులకు పిల్లాయిపల్లి కాలువ నుండి పైపులైను ఏర్పాటు చేసి లక్కారం గ్రామ శివారులోని లొద్దికుంటను నింపుతామని హామీ ఇచ్చారు. వెంటనే నీటిపారుదల అధికారులతో మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. పిలాయిపల్లి కాలువ నుండి పైప్‌లైన్ ద్వారా నీటిని లిఫ్ట్ చేసి లొద్దికుంట ను నింపడం వల్ల మూడు గ్రామాల రైతుల బీడు భూములు సాగు చేసుకునే వెసులుబాటుతో పాటు ఈ కుంట నిలవడం వల్ల కట్టు కాలువ ద్వారా లక్కారం చెరువులోకి కూడా నీటిని మళ్ళించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ పనులను వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు చెప్పారు.

మల్లూరు జీపీ నిధులు గోల్ మాల్ ?

మంగపేట, ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్) : మండలంలోని మల్లూరు గ్రామ పంచాయితీలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు సమాచారం. ఇటీవల మండలంలోని నర్సాయిగూడెం జీపీలో నిధులు పక్కదారి పట్టినట్లు ప్రచారం జరుగుతుండడంతో ఆ విషయాన్ని నినాదం దిన పత్రిక గురువారం వెలుగులోకి తేవడంతో మంగపేట మండల పంచాయతీ అధికారిణి (ఎంపీఓ) ఎం.మమత గురువారం నర్సాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంకు వెళ్లి పంచాయతీ రిజిష్టర్లను, రికార్డులను పరిశీలించిన సంగతి తెలిసిందే. కాగా మల్లూరు గ్రామ పంచాయతీకి సంబంధించి 2023 సంవత్సరానికి సంబందించి కొన్ని నిధులు , 2024 సంవత్సరానికి సంబందించి కొన్ని నిధులు పక్కదారి పట్టినట్లు తెలుస్తుంది. మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో వసూలు చేసిన డబ్బులను సుమారు లక్ష రూపాయల వరకు సబ్ ట్రెజరీ ఆఫీస్ (ఎస్టీఓ) లో జమ చేయకుండా ఆ సమయంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన వ్యక్తి ఇప్పటికీ తన వద్దనే ఉంచుకున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేస్తే వాస్తవాలు వెల్లడవుతాయని స్థానికులు అంటున్నారు.

ప్రజావాణి కార్యక్రమం రద్దు

సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): వరంగల్ ,ఖమ్మం ,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉండడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం జిల్లా కేంద్రంలో రావాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన అనంతరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు.

కీసరి ముత్తమ్మకు పలువురు నివాళులు

నర్సంపేట, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్): నర్సంపేట మున్సిపాలిటీ 19 వార్డు కి చెందిన స్వాతంత్ర సమరయోధుడు కీసరి ముత్తయ్య సతీమణి కీసరి ముత్తమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్స్ , క్లస్టర్ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, యూత్ కమిటీ బాధ్యులు, పట్టణ కమిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

నర్సంపేట మున్సిపాలిటీ 19 వ వార్డు కి చెందిన స్వాతంత్ర సమర యోధుడు కీసరి ముత్తయ్య సతీమణి ముత్తమ్మ పార్థీహ దేహం పై టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కీసరి నరేందర్, కీసరి వెంకటేశ్వర్లు, బత్తిని రాజేందర్, ఎర్ర యాకుబ్ రెడ్డి, మాదాసి రవి కుమార్, మేరుగు సాంబయ్య, మోటం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లకు బాధ్యుడు పిఓ

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్

మహాదేవపూర్ ఫిబ్రవరి 1, (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ని ఇసుక క్వారీలలో అక్రమ వసూళ్లకు టి జి ఎం డి సి పి ఓ నే బాధ్యుడని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. సహజ వనరులను దోచుకుంటూ అక్రమ వసులకు పాల్పడుతున్న ఇసుక క్వారీ యజమానుల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పిఓ చోద్యం చూస్తున్నాడని, పలుమార్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. పిఓ శ్రీరాములు ను కలవడానికి పలుమార్లు ఆఫీసుకు వెళ్లిన కలవడం లేదని ఆఫీసు తలుపుకు వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు నాగరాజు, యువసేన మండల అధ్యక్షుడు రవితేజ, సీనియర్ నాయకులు నల్ల భూగ ధర్మయ్య, చకినారపు గణపతి, మంచినీళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

పాక్స్‌కు స్థలాన్ని కేటాయించండి

- చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి

శిశు మరణాలు జరగకుండ చర్యలు తీసుకోవాలి

- 1 నుండి 10 సంవత్సరాల వయసు పిల్లలందరికి
- నులి పురుగుల మాత్రలు తప్పనిసరిగా వేయాలి
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

మేడ్చల్ ప్రతినిధి జనవరి (నినాదం న్యూస్): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోఈ నెల 10 నుండి 17 వ వరకు 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నేషనల్ వామింగ్ డే సమీక్షా సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రఘునాథ్ స్వామి తో కలిసి జిల్లా అదనపు కలెక్టరు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కాలేజీలలోఈ మాత్రలను అందించాలన్నారు. అంతే కాకుండా ఆశా, అంగన్ వాడీ వర్కర్లు వారి వారి పరిధిలో ఇంటింటికి వెళ్లి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1-2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్రం, 2-3 పిల్లలకు మొత్తం మాత్ర పొడిచేసి అందించాలని, 3-19 పిల్లలకు మాత్ర చప్పరించాలని సూచించారు. ఈ నెల 17 వ తేదిన మాపప్ డే నిర్వహించి పై తేదిలలో అందుబాటులో లేని పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ మాత్రలు అందించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టరు జిల్లాలో మాతా శిశు మరణాల పై సమీక్ష నిర్వహించి చిన్న చిన్న సమస్యలతో శిశువుల మరణాలు సంభవిస్తున్నాయని, అలా జరుగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంతే కాకుండా గర్భందాల్చిన అనంతరం రోటీన్ చెకప్ కోసం ఆసుపత్రులకు వచ్చిన ప్రతిసారి తల్లికే కాకుండా కుటుంబసభ్యులకు కూడా బిడ్డ పుట్టిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పుట్టిన బిడ్డలలో ఏదైన అనారోగ్య సమస్య ఉన్నట్లయితే వారి చికిత్సకు కాలయాపన జరుగకుండా సరైన మార్గ నిర్దేశం చేయాల్సిన బాధ్యత డాక్టర్లదే అన్నారు. జిల్లాలో మొత్తం 5 శిశుమరణాల కేసులు నమోదయ్యాయని అందులో రెండు వలసదారుల శిశు మరణాలు ఉన్నాయన్నారు. వలసదారులకు కూడా అవసరమైన మేరకు అవగాహన కల్పించి శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

"ఫ్లై యాక్సిస్" అబ్రాడ్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ వెన్ సాయి వద్ద సాయి గణేష్ రెడ్డి, దిలీప్ రెడ్డి, గణేష్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఫ్లై యాక్సిస్" అబ్రాడ్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత విదేశీ విద్య వైపు మొగ్గు చూపుతున్నారని, విద్యార్థులకు విదేశీ విద్య అందించడంలో "ఫ్లై యాక్సిస్" అబ్రాడ్ ఎడ్యుకేషన్ విదేశీ విద్యలో ట్రేడ్ మార్క్ గా ఆశాభావం వ్యక్తం చేశారు. మన దేశం నుంచి విదేశీ విద్య కోసం వెళ్లే యువతకు ఫ్లై ఆక్సిస్ అబ్రాడ్ ఎడ్యుకేషన్ కేంద్రం బాసటగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు కాలే నాగేష్, కాలే గణేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బాల్‌రెడ్డి నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్ రెడ్డి నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బాల్ రెడ్డి నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి, నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గా రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్రిష్ణ మూర్తి, సలహాదారులు సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, రామారావు, లింగారెడ్డి, శ్రీనివాసరావు, కోశాధికారి వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం

- 75 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): ప్రజల అభివృద్ధి ఆలంబనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ మిథిలా నగర్, ఆర్ .కే లేఔట్ లోని విష్ణు ప్రియ ఎనక్లేవ్ లో సీసీ రోడ్, డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్నారు. సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 12 లక్షలు, డ్రైనేజీ నిర్మాణానికి 63 లక్షలు మంజూరు చేయించి శనివారం ఆయన చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు కొలను హనుమంత రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి .లాయక్, ఖాజా, అజయ్, హరి కృష్ణ రెడ్డి, సంతోష్, అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల డప్పుల మహా ప్రదర్శనతో ప్రభుత్వం దిగి రావాలి

- కొలెపాక వెంకట్ మాదిగ
- లక్షల డప్పులు, వేల గొంతుకలను జయప్రదం చేయండి
- డప్పు రామస్వామి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 7న ఎల్బీ స్టేడియం వద్ద జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకల ప్రదర్శన లో మాదిగలు వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఎం జె ఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా 10 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ను కొంతమంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. అంతకు ముందు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం డప్పు రామస్వామి, ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, కొలెపాక వెంకట్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ , జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి. గణేష్, నాగేశ్వర్ రావు, శ్రీశైలం, రాగల ఆనంద్, డి. రమేష్, రవీందర్, స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక లింగయ్య, బి. యాదగిరి,అల్వాల భాస్కర్, డి. మల్లేష్, అనిల్ చెవిటి వెంకన్న పాల్గొన్నారు.

భూసేకరణకు సహకరిస్తున్న రైతుల త్యాగం వెలకట్టలేనిది

- కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): కొడంగల్ ప్రాంతంలో పారిశ్రామిక రంగాన్ని నెలకొల్పేందుకు భూసేకరణలో భాగంగా పోలేపల్లికి చెందిన 38 మంది రైతులకు నష్టపరిహార చెక్కులను అందించి శాలువాలతో రైతులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... కొడంగల్ ప్రాంత అభివృద్ధికి భూ సేకరణలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మీరు ఆదర్శంగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి సంకల్పంతో తమ ప్రాంత అభివృద్ధి చేయాలన్న కల మీ త్యాగాల వల్ల నెరవేర బోతుందని కలెక్టర్ అన్నారు. పరిశ్రమలు రావడం వల్ల తమ కుటుంబాల్లోని పిల్లలకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం రావడం సాధ్యం కాదని అందువల్ల ఇతర దేశాలకు ఉద్యోగాల కోసం వెళ్తున్నారని ఆయన తెలిపారు. ముందు తరాలకు మన ప్రాంతంలోనే ఉద్యోగాలు పొందేందుకు అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, దుద్యాల్ మండలం తహసిల్దార్ కిషన్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 185 పరీక్షా కేంద్రాల ద్వారా 77,863 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 69,348 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతుడే అసలైన కోటీశ్వరుడు

- ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి
- డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎక్స్ ఆస్పత్రి ఉచిత మెగా వైద్య శిబిరం

చేవెళ్ల, ఫిబ్రవరి 01(నినాదం న్యూస్): ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులే అసలైన కోటీశ్వరులు అని డాక్టర్ వైభవ్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర స్కూల్ ఆవరణంలో బిజెపి యువ నాయకులు డాక్టర్ మల్ గారి వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో టిఎక్స్ ఆసుపత్రి మెగా ఉచిత వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ డబ్బు కంటే ఆరోగ్యం చాలా విలువైనదని, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి అసలైన కోటీశ్వరుడు అని అన్నారు. ఏదైనా సాధించాలంటే మన ఆరోగ్యం బాగుండాలని మన దేహం అనారోగ్యాల కుప్పగా మారితే మనము ఏమి చేయలేమని, ఎక్కడ తిరగాలన్న ఏమి తినాలన్నా పని చేయాలన్నా మన శరీరం సహకరించదని అన్నారు. చేవెళ్ల చుట్టుపక్కల పేద ప్రజలు చుట్టుపక్కల ప్రజలు అనారోగ్యాల వారిని పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే టిఎక్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పేద ప్రజలు వారి ఉరుకుల పరుపుల జీవన విధానంలో వారి ఆరోగ్య స్థితిగతులను సైతం లెక్కచేయకుండా నిత్యం వ్యవసాయ పనులు చేస్తుంటారని, అలాంటి వారి కోసమేనని, ముందస్తు పరీక్షలు చేరకో చేసుకోవడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవచ్చని అన్నారు.పేద ప్రజలు వ్యవసాయ కూలీలు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఉచిత వైద్య శిబిరం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ షుగర్ కళ్ళు ముక్కు గొంతు, మోకాలు అరుగుదల వంటి సమస్యలపై పరీక్షలు చేశారు.,దాదాపుగా 180 మంది, ప్రజలు వృద్ధులు యువకులు వైద్య పరీక్షలు చేసుకున్నారని అన్నారు. వారిలో సమస్యలు ఎక్కువగా ఉన్నవాళ్లు హైదరాబాద్ పట్టణంలో సంబంధిత టిఎక్స్ ఆసుపత్రిలో మేగైన వైద్యం చేసుకోవచ్చని అన్నారు. వైద్య పరీక్షలు చేసుకున్న ప్రజలు యువకులు వృద్ధులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన డాక్టర్ వైభవరెడ్డికి టిఎక్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అతేల్లి అనంతరెడ్డి,చేగురి మాల్ రెడ్డి ప్రవీణ్ శేఖర్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి చంద్రశేఖర్ మహేందర్ భార్గవ్ రెడ్డి అభిషేక్ త్రినేత్ర శ్రీతం ఆనంద్ అభిషేక్ బబ్లు మిట్టు అశోక్ మధుకర్ రెడ్డి, టిఎక్స్ ఆసుపత్రి వారి డాక్టర్ల బృందం, డాక్టర్ రోహిత్ రెడ్డి పలమరాలజిస్ట్, డాక్టర్ శివకుమార్ ఈఎన్టి డాక్టర్ వినయ్ పాతలోజిస్ట్ డాక్టర్ రక్షిత్ రెడ్డి, రేడియాలజీ డాక్టర్ వ్యూహ జనరల్ ఫిజీషియన్ వైద్య బృందం వివిధ గ్రామాల ప్రజలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో డిస్పోజల్ యంత్రం

అల్వాల్, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్): బాలికల ఉన్నత పాఠశాల ఓల్డ్ అల్వాల్ లో హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆధ్వర్యంలో బాలికలకు టీచర్లకు ఉపయోగపడే విధంగా డిస్పోజల్ యంత్ర మును ఆవిష్కరించారు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి ఉపాధ్యాయులు ఆర్గనైజర్స్ రైనా సాత్విక్ షిఫ్రా యువ ఋషి శశాంక్ సాత్విక్ నాజీ పిల్లలు పాల్గొన్నారు ఆర్గనైజర్స్ మాట్లాడుతూ 14 సంవత్సరముల వయస్సు నుండి ఒక యూత్ ఆర్గనైజేషన్ గా ఎన్జీవో ఏర్పడి యూత్ లలో సమైక్యత భావం కల్పించి పేదవారిని ఎంపిక చేసి వారికి సహాయ సహకారాలు అందించడమే ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.

నేర పరిశోధనలో పోలీస్ ఐటీ సెల్ విభాగం కీలకం

- సైబర్ నేరాలు డ్రగ్స్ మాఫియా కట్టడి కోసం మరింత అప్రమతంగా ఉండాలి
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

మేడ్చల్ ప్రతినిధి,ఫిబ్రవరి1,(నినాదం న్యూస్): ఎల్‌బి నగర్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాలను రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు ఆకస్మికంగా సందర్శించారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు విభాగాల అధికారులు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు శనివారం ఎల్ బి నగర్ లోని రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ కార్యాలయాలను ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఐటి సెల్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి, రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను అందించడంతో పాటు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, 100 డయల్ వంటి అత్యవసర సేవల అమలులో ఐటి సెల్ పోషిస్తున్న పాత్రను అభినందించారు. ఐటి సెల్ కార్యాలయంలోని సోషల్ మీడియా ఇతర విభాగాల స్టాఫ్ పనితీరు సమీక్షించారు. సీసీటీవీల అవసరాన్ని ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, వాటి నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల వద్దకు పోలీసులు మరింత త్వరగా చేసుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, నూతన విధానాలను రూపొందించాలని సూచించారు. ఎస్ఓటీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. రాచకొండ పరిధిలో డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను, అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ ముఠాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సూచించారు. ఇతర దేశాల నుండి వచ్చిన శరణార్థులు ఇతర రాష్ట్రాల నుంచి పని కోసం భారీగా హైదరాబాద్ నగరానికి వస్తున్న వివిధ కార్మికులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సిపి సుదీర్ బాబు సూచించారు. అనంతరం ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటీ అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్, ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

సొంతడబ్బులతో ముళ్ళపొదలు తొలగింపు

కొడంగల్ ఫిబ్రవరి1(నినాదం న్యూస్): దౌల్తాబాద్ మండలం లోని అల్లాపూర్ చెరువు నుంచి దౌల్తాబాద్ కు వెళ్ళే దారికి ఇరువైపులా ముళ్ళపొదలు పెరిగిపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు.రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతుండడాన్ని గమనించి, గ్రామ ప్రజల కోరిక మేరకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటూరు హన్మంతు తన సొంత డబ్బులు వెచ్చించి,జెసిబి ద్వారా ముళ్ళపొదలు తొలగింపజేశారు.. దీంతో గ్రామస్థులు హన్మంతు కు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

అల్వాల్, ఫిబ్రవరి 1 0 (నినాదం న్యూస్): అభివృద్ధి పనులపైఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో ఏడు జెఎసి కాలనీలు శ్రీనివాసిక కాలనీ, గంగా అవెన్యూ, ఎం.ఈ.ఎస్ కాలనీ, ఎం.హెచ్.ఆర్.కాలనీ కాశిపురం, శాన్వి ప్రైడ్ విల్లాస్ మరియు గ్రీన్ ల్యాండ్స్ ఎంక్లేవ్ లలో సమస్యాత్మకంగా మారిన డ్రైన్ ఔట్లేట్ సమస్యను పరిష్కరించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని, మరియు మంచినీటి కనెక్షన్లు త్వరితగతిన ఇవ్వాలని అదేవిధంగా మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్లో డ్రైనేజీ పనులు ప్రారంభించాలని, భరత్ నగర్ లో కూడా మంచినీటి సరఫరా ఎత్తు ప్రాంతాలకు సరిగ్గా జరగడం లేదని వెంటనే అవసరమైన చోట స్లూఇస్ వాల్వెలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జి.ఎం.సునీల్ , డి.జీ.ఎం. సాంబయ్య మేనేజర్ సుజయ్ బి.ఆర్.ఎస్ నాయకులు డోలి రమేష్, జీ.కే. హనుమంతు రావు, అమీణుద్దీన్, భాగానంద్ రావు ఉష శ్రీ తదితరులు అన్నారు.

కొండగట్టు అంజన్న సన్నిధిలో రాష్ట్ర డిజిపి జితేందర్ పూజలు

మల్యాల, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో శనివారం రాష్ట్ర డిజిపి జితేందర్ స్వామి వారి సన్నిధానంలో సతీ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అర్చకులు డిజిపి దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ప్రాకార మండపంలో స్వామివారి శేష వస్త్రం సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డివిస్పి రఘు చందర్, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, మల్యాల సిఐ నీలం, రవి ఎస్సై నరేష్, స్థానాచార్యుడు కపిందర్, ప్రధాన అర్చకుడు జితేందర్ ,పర్యవేక్షకుడు హరినాథ్, ఇన్స్పెక్టర్ అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

మహాకుంభమేళాకు చర్లపల్లి నుంచి ప్రత్యేక రైళ్లు

జమ్మికుంట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) :మహా కుంభమేళా కు వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి మరికొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఫిబ్రవరి 24 తేదీల మధ్య ఈ ట్రైన్స్ రాకపోకలు సాగించనున్నాయి.మొత్తం ఆరు ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.బీదర్ – ధనపుర్ మధ్య ఫిబ్రవరి 14వ తేదీన స్పెషల్ ట్రైన్ ఉంటుంది. ఇది ఉదయం 11 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి... రెండో రోజు నాడు రాత్రి 11. 55 గంటలకు ధన్ పుర్ చేరుతుంది. ఈ ట్రైన్ జహీరాబాదాద్, వికారాబాద్, బేగంపేట్, సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, జమ్మికుంట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్, కాగజ్ నగర్ తో పాటు మరికొన్ని స్టేషన్ల మీదుగా వెళ్తోంది.ఇక హైదరాబాద్ లోని చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ధన్ పూర్ కు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలును ప్రకటించింది. ఈ ట్రైన్ (నెంబర్ 07112)ఫిబ్రవరి 16వ తేదీన ధన్ పుర్ నుంచి మధ్యాహ్నం 3.15 గంటలకు బయల్దేరుతుంది. రెండో రోజు రాత్రి 11. 45 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఇక చర్లపల్లి నుంచి ధన్ పుర్ మధ్య మరో సర్వీస్(07077) అందుబాటులో ఉంటుంది. ఈ ట్రైన్ ఫిబ్రవరి 18,22 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. మధ్యాహ్నం 3 గంటలకు చర్లపల్లి నుంచి బయల్దేరుతుంది. రెండో రోజు రాత్రి 11. 55 గంటలకు ధన్ పుర్ రైల్వే స్టేషన్ కు చేరుతుంది.ధనపుర్ నుంచి చర్లపల్లికి ఫిబ్రవరి 20, 24 తేదీల్లో ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఈ ట్రైన్ (07078) ధన్ పుర్ నుంచి మధ్యాహ్నం 03.15 గంటలకు బయల్దేరి... రెండో రోజు రాత్రి 11.45 గంటలకు చర్లపల్లి స్టేషన్ కు చేరుతుంది. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలి.

గందె రాధిక శ్రీనివాస్ సేవలు అభినందనీయం

-చైర్మన్ దంపతులను ఘన సన్మానం చేసిన వైశ్య సంఘం నేతలు

జమ్మికుంట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ దంపతులకు హుజురాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సుద్దాల హరిశంకర్ ఆధ్వర్యంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె శ్రీనివాస్ కు పదవి విరమణ ఆత్మీయ సన్మాన సత్కారం చేశారు.ఈ సందర్భంగా వైశ్య సంఘ నేతలు గందె రాధిక శ్రీనివాస్ లు చేసిన పట్టణ అభివృద్ధిని వైశ్య సంఘ భవన నిర్మాణానికి సంఘ స్మశాన వాటికకు చేసిన అభివృద్ధిని పలువురు ప్రసంశించారు. ఈ సందర్భంగా గందె రాధికా శ్రీనివాస్ మాట్లాడుతూ, మా ఎదుగుదలకు ఎంతో ముఖ్య పాత్ర పోషించిన ఆర్యవైశ్యులకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఎప్పుడూ ఏ కష్టం వచ్చినా ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని సంఘ శ్రేయస్సు కు సమాజా శ్రేయస్సు కు సమాజాభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని వారు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మానం తో మాపై మరింత బాధ్యత పెరిగిందని తెలియజేసారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్యవైశ్య సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి నూక శ్రీనివాస్ కోశాధికారి రేణిగుంట్ల సురేష్ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కోడిత్యాల నాగరాజ్ వాసవి క్లబ్ మెన్స్ అధ్యక్షులు అక్కినపల్లి శ్రవణ్ కుమార్ ఉమెన్స్ అధ్యక్షురాలు నార్ల అర్చన, ఆవోప అధ్యక్షులు శివనాధుని ఈశ్వరయ్య సంఘనాయకులు నార్ల రాజేందర్ క్యాస ఛక్రధర్,వివేకవర్ధిని ప్రసాద్,క్యాస ఉపేందర్ ,పుల్లూరి శ్రీకాంత్, కోమురవెల్లి రఘువీర్ భూపతి కుమారస్వామి బల్లు పున్నం తాటిపెల్లి రాజన్న, కేదారేశ్వర రాజన్న ,కొమురవేల్లి హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

జమ్మికుంట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): జమ్మికుంట ఎం ఆర్ సి లో తెలంగాణ టీచర్స్ యూనియన్ జమ్మికుంట ఇల్లందకుంట శాఖల ఆధ్వర్యంలో 2025 సంవత్సరం సంఘ నూతన క్యాలెండర్ జమ్మికుంట మండల విద్యాధికారి మంతెన హేమలత ఇల్లందకుంట మండల విద్యాధికారి కె రాములు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఏ లను వెంటనే ప్రకటించాలని, పూర్తిస్థాయిలో హెల్త్ కార్డులు అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా 40% ఫిట్మెంట్ తో పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ లోన్స్, మెడికల్ బిల్లులు మరియు సరెండర్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు దేవోజు నాగరాజు, ప్రధాన కార్యదర్శి తోట వేణు గోపాల్, ఇల్లందకుంట మండల శాఖ అధ్యక్షులు కొర్ర గోపి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి సుధాకర్ ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, రావుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోగుల ఆంజనేయులు, శ్రీనివాస్, రాసపల్లి సరిత, జరీనా అంజుమ్, జిల్లా కార్యదర్శులు జూపాక వీరస్వామి, ఆకుల వేణుగోపాల్, సుమలత, మండల శాఖల బాధ్యులు భూక్య తిరుపతి, మాడిశెట్టి విజయ్ కుమార్, సోమ నగేష్, బండ సారంగం, జయలక్ష్మి, శ్రీనివాస్, హరీష్ కుమార్, వినీత, అనూష, రాణి, అపర్ణ, అనిల్, ఆనందం ,శ్రీనివాస్, సీఆర్పీలు రవి, గురప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థి ప్రతిభ

వెల్గటూర్,ఫిబ్రవరి01(నినాదం న్యూస్):రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ లో వెల్గటూర్ మండలం లోని ముత్తునూరు విద్యార్థిని కే స్వాతి ఉత్తమ ప్రతిభను కనబరిచింది.ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో గత నెల 31న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర సాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ ప్రతిభాపాటవ పరీక్షల్లో ముత్తునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పాల్గొన్న కే స్వాతి అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరించింది. దీనికి గాను ఆమెకు ప్రశంసా పత్రంతో పాటు రెండు వేల రూపాయల నగదు రివార్డు ప్రధానం చేసారు.ఈ ప్రతిభ ఆధారంగా టెడ్ ఎక్స్ లో పాల్గొనుటకు అర్హత సాధించిందిఅవార్డు రావడంలో కృషి చేసిన ఆంగ్ల ఉపాధ్యాయుడు ఏ వెంకటేశ్వర రెడ్డి కృషిని,విద్యార్థినిని ప్రధానోపాధ్యాయురాలు విమలాదేవి, ఉపాధ్యాయులు,పలువురు అభినందించారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు బట్టలు పంపిణీ

కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్): బొమ్మకల్ సెంట్రల్ లైటింగ్ ఇటుక బట్టీల వద్ద 90 మంది వలస కూలీలకు లైన్స్ క్లబ్ కాళేశ్వరి మెతుకు మంజుల ఆధ్వర్యంలో పండ్లు,బట్టలు వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మునిపల్లి ఫణీత, రాధ, భారతి, రజిని, లక్ష్మి, చింతల లావణ్య, చింతల కిషన్ పటేల్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్

- గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది
- తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
- బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి
- కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్)కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు. అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది. తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పెరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని కోరుతున్నా.,ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నా మొత్తంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ 2025,2026 దేశ గతిని మార్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్ మనుషులోయ్ అన్నట్లుగా... ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి

- అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్
- నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న అల్ ఫోర్స్ అభినేత
- నరేందర్ రెడ్డి గెలుపే మా లక్ష్యం
- ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్

జమ్మికుంట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) :ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డిని బరిలో నిలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడంతో జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టిన జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ, ఒక ఉపాధ్యాయుడిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది నిరుద్యోగులకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను స్థాపించి ఉపాధి కల్పించిన గొప్ప మానవతావాది నరేందర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. నిరుద్యోగుల కు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను స్థాపించి ఎంతోమందికి జీవనోపాధి కల్పిస్తున్నారని అలాంటి వ్యక్తిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపిస్తే రాబోయే రోజుల్లో మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక అవుతారని ఆయన తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నరేందర్ రెడ్డి పేరు తెలియని వారు ఉండాలని ఎంతోమందికి విద్యాబోధన అందిస్తూ గొప్ప గొప్ప ఇంజనీర్లను డాక్టర్లను తయారు చేసిన ఘనత వారికే దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని ఉన్నత విలువల తో కూడిన విద్యను అందిస్తూ సమాజానికి ఎంతోమంది విద్యావంతులను అందిస్తున్న ఆల్ఫోర్స్ అధినేతకు అండగా నిలబడి ఆయన గెలుపుకు మనమందరం ప్రయత్నం చేయాలని ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సన్నీ సీనియర్ ఎన్ఎస్యు ఐ నాయకులు అజామద్ సోహల్ సమీర్ నరేష్ రాజేష్, బబుల్ మహేష్ సలీం తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- నిరుపేదలకు "సురక్ష"హాస్పిటల్ సేవలు అభినందనీయం..
- కాంగ్రెస్ నేత పాతకాల ప్రవీణ్..
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం
- ప్రముఖ వైద్యులు డాక్టర్ తిరుపతి స్వర్ణలత

జమ్మికుంట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) :జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు కేశవపురం లో కాంగ్రెస్ నాయకుడు పాతకాల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నిరుపేదలకు సేవ అందించడంలో ఎప్పుడూ ముందు వరుసలో ఉండే పట్టణంలోని సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ తిరుపతి స్వర్ణలత సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రవీణ్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి సుమారు 200 మంది గ్రామస్తులు హాజరై వైద్య సేవలు పొందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు తిరుపతి స్వర్ణలత మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని వారు ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా కొన్ని సీజనల్ వ్యాధులు సంక్రమిస్తున్నాయని ముఖ్యంగా దగ్గు జలుబు లాంటివి ఎక్కువ మందికి వస్తున్నాయని వారంతా కూడా డాక్టర్ను సంప్రదించి మందులు వాడాలని సొంత వైద్యం మంచిది కాదని సూచించారు. అనంతరం డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే సురక్ష హాస్పిటల్ కి వస్తే మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఆమె తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి మందులు కూడా అందించారు. డాక్టర్లకు హాస్పటల్ సిబ్బందికి విజయవంతం చేసిన 15వ వార్డు ప్రజలకు ప్రవీణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దళితులకు న్యాయం : ప్రణవ్

- మాట ఇచ్చాం, నిలబెట్టుకున్నాం
- దళిత బంధు నిధులు రాకుండా ఆపింది కౌశిక్ రెడ్డి
- నిధుల విడుదలకు కృషిచేసిన అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు
- త్వరలోనే జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

జమ్మికుంట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని, దళిత బంధు నిధుల విడుదల ద్వారా మరోసారి అది రుజువైందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం సింగాపురం లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండేళ్లు ఎమ్మెల్సీ గా, ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి దళిత బంధు నిధులు విడుదల చేయడానికి ఎందుకు ప్రయత్నించ లేదని ప్రశ్నించారు.దళితుల భావోద్వేగాలను రెచ్చగొట్టి దళితుల తో దళిత బంధు రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్టు దళిత బంధు నిధుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారుల కే నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కేసీఆర్,కేటీఆర్ కు దగ్గర అని చెప్పుకొని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదని,ప్రభుత్వ పథకాల పై కౌశిక్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.మార్చ్ 31 వరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలియజేశారు. కాంగ్రె స్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కౌశిక్ రెడ్డి ఓర్వ లేక పోతున్నాడని,తెలంగాణ భవన్లో ప్రెస్ మీట్ లు పెట్టడం కాదని ప్రజల వద్దకు వెళ్తే వారే కౌశిక్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్తారన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి..

ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.తమ సమస్యల పరిష్కారానికి పలువురు జర్నలిస్టులు ప్రణవ్ నివాసంలో కలవగా వారు తెలిపిన ప్రతి సమస్యను తెలుసుకున్న ప్రణవ్ వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ మైనార్టీ నాయకుడు ఎండి అప్సర్ సోషల్ మీడియా కన్వీనర్ మిడిదొడ్డి రాజు స్థానిక కాంగ్రెస్ నేతలు నాయకులు తదితరులు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్): కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, ప్రభుత్వం పంపించిన నివేదికలను కేంద్రం పెడచెవిన పెట్టిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ బడ్జెట్లో ప్రత్యేక నిధులు ఏమీ లేవని మండిపడ్డారు.నిర్మల సీతారామన్ తెలుగు బిడ్డ అయి ఉండి అందులోనూ దేశం అంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులు అని తెలుగు పద్యం చదివితే తాము ఆనందపడ్డామని కానీ క్షణాల్లోనే ఆనందాన్ని ఆవిరి చేశారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం బిజెపికి ఆనవాయితీగా మారిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుపైన కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు రాష్ట్రానికి రావలసిన నిధులపై దృష్టి పెట్టాలని కోరారు.

ముగిసిన రాష్ట్ర పోలీసు క్రీడా పోటీలు

-ముఖ్యఅతిథిగా హాజరైన డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్

కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు కరీంనగర్ పోలీసు కమిషనర్ పరేడ్ గ్రౌండ్ నందు శనివారం నాడు ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ హాజరయ్యారు. ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన డీజీపీకి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సాయుధ బాల గారు గౌరవ వందనం సమర్పించారు. ఇటీవలే ఆధునికరించిన పరేడ్ గ్రౌండ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ విధంగా మాట్లాడారు. ఇటీవల పోలీసు పరంగా జాతీయస్థాయిలో జరిపిన ఒక సర్వే ప్రకారం జాతియ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు ముందంజలో ఉన్నారు. అంతేకాకుండా ఇటీవలే జరిగిన ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ పోటీలందు తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారన్నారు. రానున్న రోజుల్లో కూడా జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అందుకుగాను జాతీయస్థాయిలో క

రోజూ ఒక కప్పు చెర్రీ పండ్లు
తింటే లాభాలు ఎన్నో..

చెర్రీ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వీటిని ఎక్కువగా తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటారు. చెర్రీ పండ్లను స్వీట్లు లేదా కేకులపై పెట్టి ఇస్తుంటారు. కేవలం ఆ సమయంలో మాత్రమే ఈ పండ్లను తింటుంటారు. అయితే వాస్తవానికి తీపిగా ఉన్నప్పటికీ ఈ పండ్ల ద్వారా మనకు లభించే క్యాలరీలు చాలా తక్కువే. చెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చెర్రీ పండ్లతో అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. చెర్రీ పండ్లలో మన శరీరానికి ఉపయోగ పడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు చెర్రీ పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శరీరానికి పోషణను అందిస్తాయి. దీంతో పోషకాహార లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు.

గౌట్, యూరిక్ యాసిడ్ నుంచి విముక్తి..

చెర్రీ పండ్లు మనకు మార్కెట్‌లో ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. అయితే ఇవి ఎక్కువగా వేసవి సీజన్‌లో వస్తాయి. ఈ సీజన్‌లో మనకు బయట రహదారుల పక్కన బండ్లపై ఈ పండ్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అందువల్ల ఈ పండ్లను మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు కొని తినవచ్చు. ఇక చెర్రీ పండ్లలో ఆంథో సయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటి వల్లే ఈ పండ్లు అంత ఎర్రని రంగులో ఆకర్షణీయంగా



కనిపిస్తాయి.
అందువల్ల చెర్రీ పండ్లను తింటుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, గౌట్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉన్నవారికి చెర్రీ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పండ్లను రోజూ తింటుంటే యూరిక్ యాసిడ్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గౌట్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

నిద్రలేమి సమస్యకు..

చెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే పొటాషియం, ఫైబర్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. పొటాషియం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. రోజూ విరేచనం సాఫీగా అవుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. చెర్రీ పండ్ల ద్వారా మనకు మెలటోనిన్ అనే హార్మోన్ సహజసిద్ధంగా లభిస్తుంది. ఇది నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక రాత్రి పూట చెర్రీ పండ్లను తింటున్నా లేదా వాటి జ్యూస్‌ను తాగినా చక్కగా నిద్రపోవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

గుండె ఆరోగ్యానికి..

ఈ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే ఒళ్లు నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే కండరాల నొప్పులు, వాపులు తగ్గుతాయి. శారీరక శ్రమ నుంచి త్వరగా రికవరీ అవుతారు. మళ్లీ చురుగ్గా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చెర్రీ పండ్లలో గుండెకు ఎంతగానో మేలు చేసే అనేక సమ్మేళనాలు ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్ ఈ పండ్లలో ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తాయి. కొలెస్ట్రాల్, బీపీని అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె సంబంధ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. ఇలా చెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

ఫూల్ మఖనాలతో ప్రయోజనాలేన్నో..



తియ్యని వంటకాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. ఇంట్లో లేదా బయట ఫంక్షన్లలో, ఇతర ఎక్కడైనా సరే తీపి వంటకాలు కనిపిస్తే రుచి చూసే దాకా వదలరు. తియ్యని వంటకాలను చూడగానే చాలా మందికి నోట్లో నీళ్లూరతాయి. అయితే తియ్యని వంటకాల కోసం ఎక్కువగా ఫూల్ మఖనాలను ఉపయోగిస్తారు. వీటిని ఆయా వంటల్లో వేసినట్లు కూడా చాలా మందికి తెలియదు. ఇక ఫూల్ మఖనాలను చాలా మంది బయట మార్కెట్‌లో చూసే ఉంటారు. వీటినే లోటస్ సీడ్స్ అని, తామర విత్తనాలు అని కూడా అంటారు. తామర విత్తనాలను వేయించి వీటిని తయారు చేస్తారు. ఫూల్ మఖనాలు కాస్త ఖరీదు ఎక్కువగానే కలిగి ఉంటాయి. అయితే ఇవి అందించే ప్రయోజనాలు మాత్రం అద్భుతమనే చెప్పాలి. ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు ఉన్నవారికి..

ఫూల్ మఖనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అలాగే వీటిల్లో క్యాలరీలు కూడా తక్కువగానే ఉంటాయి. వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండి ఉన్నట్లుగానే అనిపిస్తుంది. ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహారం పరిమాణం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తమ డైట్ ప్లాన్‌లో ఫూల్ మఖనాలను చేర్చుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. అలాగే వీటిని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఫూల్ మఖనాలలో మెగ్నిషియం ఎక్కువగా ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే బీపీ అదుపులో ఉంటుంది. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది.

కిడ్నీ సమస్యలు ఉన్నవారికి..

ఫూల్ మఖనాలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఫూల్ మఖనాలను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందట. హార్ట్ ఎటాక్‌లు రాకుండా చూసుకోవచ్చని చెబుతున్నారు. ఫూల్ మఖనాలను తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. దీంతో కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. అలాగే పొటాషియం ఎక్కువగా ఉంటుంది కనుక కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. దీంతో కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. ఫూల్ మఖనాలను తింటే క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మారుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా నివారిస్తుంది. కనుక ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.

వీరు తినకూడదు..

అయితే ఫూల్ మఖనాలను తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలిగినప్పటికీ కొందరికి వీటిని తింటే పడవు. గ్యాస్, అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఫూల్ మఖనాలను తినడం మానేయాలి. ఇక ఫూల్ మఖనాలను మోతాదులో తింటే ఏమీ కాదు. కానీ అధికంగా తింటే మాత్రం షుగర్ లెవల్స్ పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కనుక షుగర్ వ్యాధి ఉన్నవారు వీటిని తింటే అప్రమత్తంగా ఉండాలి. అలాగే కొందరికి వీటిని తింటే అలర్జీలు వచ్చే చాన్స్ ఉంది. ఫుడ్ అలర్జీ సమస్య ఉన్నవారు కూడా వీటిని తినకపోవడమే మంచిది. ఇక మిగిలిన ఎవరైనా సరే ఫూల్ మఖనాలను తినవచ్చు.

చేద్దామా.. 75 చాలెంజ్!

ఇప్పుడంతా.. '75 హార్డ్ చాలెంజ్' ట్రెండ్ కొనసాగుతున్నది. 2025 నూతన సంవత్సర తీర్మానాల్లో.. ఇప్పుడిదే వైరల్‌గా మారింది. దీని గురించి కొత్తగా వింటున్నవారు మాత్రం.. '75 హార్డ్ చాలెంజ్' అంటే ఏమిటి? దీని నియమాలేంటి? దీన్ని కొనసాగించడం వల్ల కలిగే లాభాలేంటి? నష్టాలేంటి? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈక్రమంలో '75 హార్డ్ చాలెంజ్' గురించి వ్యాయామ నిపుణులు ఇలా వివరిస్తున్నారు. 75 హార్డ్ చాలెంజ్‌లో కఠిన నియమాలను పాటించాల్సి ఉంటుంది. అందులో ప్రధానమైనది.. 75 రోజులపాటు ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు, మద్యానికి దూరం పాటించాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు చొప్పున 45 నిమిషాలపాటు వ్యాయామం చేయాలి. ఈ రెండు వ్యాయామాల్లో ఒకటి కచ్చితంగా ఇంటి బయటే చేయాల్సి ఉంటుంది. పార్క్, జిమ్, ఆరుబయట ప్రదేశాలను ఎంచుకోవచ్చు. రోజూ మూడు లీటర్ల మంచినీళ్లు తాగాలి. ప్రతిరోజూ కనీసం 10 నిమిషాలపాటు ఒక నాన్ ఫిక్షన్ పుస్తకం చదవాలి. కొంచెం కష్టమైనా.. ఇష్టంగా ఫాలో అయిపోతే మానసికంగా, శారీరకంగా ఎంతో మార్పు కనిపిస్తుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. ఈ చాలెంజ్‌లోకి దిగినవారిలో చాలామంది.. 75 రోజులు పూర్తయినా ఈ నియమాలను కొనసాగిస్తూనే ఉన్నారట. ప్రతిరోజూ

వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మెరుగుపడటం, పుస్తకాలు చదివే పద్ధతిలోనూ వారు చాలా మార్పులు గమనిస్తున్నారట. 75 రోజులపాటు ఫాలో కావడం వల్ల.. ఈ చాలెంజ్ ప్రభావాలు త్వరగా వదిలిపోవని నిపుణులు చెబుతున్నారు. బయటి ఆహారాన్ని మానేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు డబ్బుకూడా ఆదా అవుతుందని అంటున్నారు. ఇక పుస్తకాలు చదవడం.. ఆలోచనా విధానంలో మార్పులు తీసుకొస్తుంది. ఇలా.. ఇష్టపడి చేస్తే చాలెంజ్‌ను పూర్తి చేయడంతోపాటు దీర్ఘకాలంపాటు కొనసాగించవచ్చని సలహా ఇస్తున్నారు.

NINADAM
MARKET

బడ్జెట్‌లో రైతాంగానికి తీపికబురు..
కిసాన్ క్రెడిట్ కార్డ్ ఎవరికి లాభం..?

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల్ సీతారామన్ 2025-26 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో పలు కీలక ప్రకటనలు చేశారు. ముఖ్యంగా వేతన జీవులకు పెద్ద ఊరట కల్పించారు. రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపుతో పాటు, వృద్ధులకు కూడా పన్ను రిటర్న్‌ల దాఖలులో మినహాయింపు ఇచ్చారు. వీటన్నింటి మధ్య, వ్యవసాయ దేశంలోని అన్నదాతలకు పెద్ద బహుమతి అందించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచారు. బడ్జెట్ ప్రారంభంలో ఆర్థిక మంత్రి రైతుల కోసం ప్రధాన మంత్రి ధనధాన్య యోజనను ప్రకటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ బడ్జెట్‌లో యావత్ దేశంలోని రైతులకు మేలు జరగనుంది. కొత్త పథకాలతో రైతుల ముఖాల్లో చిరునవ్వు తెచ్చాయి. క్రెడిట్ కార్డు పరిమితిని పెంచడం వల్ల 7.7 కోట్ల మంది రైతులకు సహాయం అవుతుంది. ఈ క్రెడిట్ కార్డు పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. దీని కారణంగా ఇప్పుడు వివాహ సహాయ పథకం పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెరిగింది. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 7.7 కోట్ల మంది రైతులు, మత్స్యకారులు, పాడి రైతులకు తక్కువ సమయంలో రుణ సౌకర్యం లభిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత పనుల కోసం రైతులకు సకాలంలో రుణాలు అందించడానికి కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇందులో రైతులకు 2 శాతం వడ్డీ రాయితీ, 3 శాతం ముందస్తు చెల్లింపు ప్రోత్సాహకం ఉన్నాయి. రైతులు ప్రతి సంవత్సరం రాయితీపై రుణాలు పొందగలుగుతారు. 2012 సంవత్సరంలో, ఎలక్ట్రానిక్ కిసాన్ క్రెడిట్ కార్డ్‌ను సరళీకృతం చేయడానికి, జారీ చేయడానికి ఇది సవరించడం జరిగింది బడ్జెట్ ప్రకటనతో, రుణగ్రహీత రైతులు, రుణాలు ఇచ్చే స్వావలంబన కలిగిన రైతులు, మౌఖిక కౌలుదారులు, వాటా పంట రైతులు అర్హులైన కేటగిరీ కిందకు వస్తారు. ఇది కాకుండా, %ూన+% అంటే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్, %జీూ+% అంటే జాయింట్ లయబిలిటీ గ్రూప్, ఇందులో అద్దెదారులు. షేర్ క్రాపర్లు కూడా ఈ పథకం పరిధిలోకి వస్తారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటంటే, ఇన్‌పుట్ డీలర్‌లతో అతుకులు లేని లావాదేవీలలో రైతులకు మరింత సహాయం చేస్తుంది. వారు తమ ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలలో విక్రయించినప్పుడు, అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తారు. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుపై అతి తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు అందజేస్తారు. ఈ రుణం రైతులకు వ్యవసాయం కోసం అందజేస్తారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయానికి కొనుగోలు చేయడానికి %ఖజజ% పరిమితిని ఉపయోగించవచ్చు. దేశంలో ఎక్కువగా చిన్న రైతులు ఉన్నారు. వ్యవసాయానికి తగినంత డబ్బు లేక ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే..! అందుకే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కేసీసీ పథకాన్ని ప్రారంభించింది. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం సుమారు 26 సంవత్సరాల క్రితం 1998 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ఈ పథకం కింద, వ్యవసాయం, సంబంధిత పనులు చేసే రైతులకు 9 శాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు అందిస్తారు. ఈ పథకం ప్రత్యేకత ఏమిటంటే, ప్రభుత్వం రుణంపై వసూలు చేసే వడ్డీపై 2 శాతం రాయితీని కూడా ఇస్తుంది. అదే సమయంలో, మొత్తం రుణాన్ని సకాలంలో చెల్లించే రైతులకు ప్రోత్సాహకంగా మరో 3 శాతం రాయితీ ఇస్తారు. అంటే ఈ రుణాన్ని రైతులకు కేవలం 4 శాతం వార్షిక వడ్డీకే అందజేస్తారు. జూన్ 30, 2023 నాటికి, అటువంటి రుణాలు తీసుకున్న వారి సంఖ్య 7.4 కోట్లకు పైగా ఉంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 8.9 లక్షల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయి.

కొత్త ఐటీ విధానంలో కనీస పన్ను మినహాయింపు పరిమితి ఎంతో తెలుసా..!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సర (2025-26) బడ్జెట్‌ను శనివారం పార్లమెంట్‌కు సమర్పించారు. బడ్జెట్‌లో కీలకమైన ఆదాయం పన్ను శ్లాబ్‌ల విషయమై మధ్య తరగతి వర్గానికి కాస్త రిలీఫ్ కల్పించారు. రూ.4 లక్షల వరకూ ఆదాయం పన్ను ప్రాథమిక మినహాయింపు కల్పించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నూతన ఆదాయం పన్ను విధానం కింద రూ.3 లక్షల వరకూ కనీస పన్ను మినహాయింపు కల్పించారు నిర్మలా సీతారామన్. 2023-24లో నూతన ఆదాయం పన్ను విధానం ద్వారా కనీస పన్ను మినహాయింపు రూ.2.5లక్షలకే పరిమితం చేశారు. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో దాన్ని రూ.3 లక్షలకు పెంచారు నిర్మలా సీతారామన్. వివిధ పన్ను పొదుపు పథకాలతో కలిసి ఉన్న పాత ఆదాయం పన్ను విధానంలో చివరిగా 2014 లో రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షలకు మాత్రమే కనీస పన్ను మినహాయింపు పరిమితి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకున్నది. కనీస పన్ను మినహాయింపు పరిమితికి మించి ఆదాయం పెరిగితే సదరు పన్ను చెల్లింపుదారులు కనీస శ్లాబ్ ఆదాయం పన్ను చెల్లించాల్సిందే. కొన్ని ప్రత్యేకమైన కేసుల్లో తప్ప.. స్థూల పన్ను ఆధారిత ఆదాయం కొత్తగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన కనీస పరిమితిని దాటినా ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది.

విధానానికి అనుగుణంగా పన్ను మినహాయింపులు

ఒకవేళ, పన్ను చెల్లింపుదారుడు ఒక ఆర్థిక సంవత్సరంలో పాత ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకుంటే.. సంబంధిత వ్యక్తి వయస్సును బట్టి పన్ను మినహాయింపు లభిస్తుంది. సదరు వ్యక్తి వయస్సు 60 ఏండ్లలోపు అయితే పాత ఆదాయం పన్ను విధానంలో రూ.2.5 లక్షల వరకూ పన్ను మినహాయింపు లభిస్తుంది. ఒకవేళ, పన్ను చెల్లింపుదారుడు 60 ఏండ్లు గానీ, 80 ఏండ్లలోపు వయస్సు కలిగి ఉంటే సీనియర్ సిటిజన్‌గా రూ.3 లక్షల వరకూ పన్ను మినహాయింపు పొందుతారు. 80 ఏండ్లకు పైగా వయస్సు గల సూపర్ సీనియర్ సిటిజన్ ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.5 లక్షల వరకూ పన్ను మినహాయింపు పొందొచ్చు.

ఈ కేసుల్లో ఐటీఆర్ ఫైలింగ్ తప్పనిసరి

ప్రస్తుతం నూతన ఆదాయం పన్ను విధానాన్ని డీఫాల్ట్ టాక్స్ విధానంగా కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించింది. దీని ప్రకారం పన్ను చెల్లింపుదారులందరికీ కనీస పన్ను మినహాయింపు రూ.3 లక్షల వరకూ ఉంటుంది. ఆదాయం పన్ను చట్ట ప్రకారం స్థూల పన్ను ఆదాయం కనీస మినహాయింపు పరిమితి కంటే తక్కువగా ఉన్నా ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది.

- ఒకవేళ ఒక ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ బిల్లు రూ. లక్ష కంటే ఎక్కువగా ఉంటే..
- ఒక వ్యక్తి విదేశీ ప్రయాణాల ఖర్చు రూ.2 లక్షలు, అంతకంటే ఎక్కువా ఉంటే..
- విదేశీ ఆస్తుల నుంచి ఆదాయం వస్తున్నా..
- పన్ను చెల్లింపుదారుడు తన నైపుణ్య ఆదాయం రూ.10 లక్షలు, అంతకంటే ఎక్కువగా ఉన్నా
- సేవింగ్స్ ఖాతాల్లో రూ.50 లక్షలు, అంతకన్నా ఎక్కువ. కరంట్ ఖాతాలో రూ.కోటి అంతకన్నా ఎక్కువ డిపాజిట్ చేసినా ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది.

ఒడిదొడుకుల మధ్య ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఫ్లాట్‌గా ముగిశాయి. శనివారం ఉదయం లాభాలతో ప్రారంభమైనా.. తిరిగి నష్టాల్లోకి పడిపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ స్వల్పంగా 5.39 పాయింట్లు లాభంతో 77,505.96 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 77,899.05 పాయింట్ల గరిష్టానికి చేరుకుని.. తిరిగి 77,006.47 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 26.25 పాయింట్ల

లబ్ధితో 23,482.15 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రా డే ట్రేడింగ్‌లో 23,632.45 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి.. తిరిగి 23,318.30 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. బీఎస్ఈ-30లో జొమాటో ఏడు శాతానికి పైగా లబ్ధి పొందగా, ఐటీసీ హోటల్స్, ఐటీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ, ఆల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్‌నష్టాలతో ముగిశాయి. శుక్రవారం వరకూ దేశీయ స్టాక్ మార్కెట్లలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.1,188.99 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేశారు. గ్లోబల్ క్రూడాయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌పై 0.29 శాతం తగ్గి 76.67 డాలర్ల వద్ద తచ్చాడుతున్నది.

4న విద్య కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

.పెద్దపల్లి, ఫిబ్రవరి 01(నినాదం న్యూస్):ఫిబ్రవరి 4న మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చే రాష్ట్ర నూతన విద్య పాలసీ రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రాష్ట్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం విద్యా కమిషన్ కు బాధ్యతలు అప్పగించిందని,ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఫిబ్రవరి 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.
ప్రజాభిప్రాయ కార్యక్రమంలో టీచర్లు, జూనియర్ లెక్చరర్లు,డిగ్రీ ప్రొఫెసర్, ఇంజనీరింగ్ కళాశాల పిజి కళాశాలల అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు,విద్యా నిపుణులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను విద్యా కమిషన్ కు తెలియజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించద్దు

-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

.సుల్తానాబాద్, ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్):తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించద్దు అని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ సిబ్బందికి సూచించారు.శనివారం సు ల్తానాబాద్ మండలం గట్లేపల్లి మానేరు నుండి ప ట్టణ ప్రజలకు త్రాగునీరు అందించే పైపులైను లీకే జీలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూ చించారు. త్వరలో వేసవి కాలం దృశ్య నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున, ముందస్తుగా ప్రణా ళిక బద్దంగా నీటి సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం స్థానిక అశోక్ నగర్ సమీపాన ఉన్న మంచి నీటి బావి తో పాటు విద్యుత్ వాడకాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ కమిషన్ తో పాటు సిబ్బంది ఉన్నారు.

కార్పొరేట్లకు అనుకూలంగా,

పేదలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్

. మంథని టౌన్ ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్)కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన 2025-26 వార్షిక బడ్జెటు దేశంలోని కార్పొరేట్లకు అనుకూలంగా పేద ప్రజలకు వ్యతిరేకంగా ఉందని టిపిసిసి ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు శశిభూషణ్ కాచే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ నుండి 8మంది బి.జె.పి ఎం.పి.లను ప్రజలు ఎన్నుకున్నా, రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రాజెక్టుల కు విజ్ఞప్తి చేసినా కేంద్రం పట్టించుకో లేదన్నారు, బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెటు ప్రవేశపెట్టిన అనంతరం జాతీయ స్టాక్ మార్కెట్ కుప్ప కూలడం వల్ల మధ్య తరగతి ప్రజల ఆశలు ఆవిరైనాయని. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర చట్ట బద్ధత పై ప్రస్తావన లేదని, బడ్జెట్ దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజల ఆశలు, ఆకాంక్షలను నేరవేర్చే విధంగా లేదని ఆరోపించారు.

ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

.సుల్తానాబాద్, ఫిబ్రవరి 01(నినాదం న్యూస్):పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ జ యంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పూసాల భక్త మార్కండేయ దేవాలయం,పట్టణ ప ద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మ శాలి శ్రేణులు మాట్లాడుతూ పద్మశాలీల ఆరాధ్య దైన మార్కండేయుడి స్ఫూర్తితో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే జీ వితానికి పరమార్థం ఉంటుందన్నారు.ఈ కార్యక్ర మంలో పద్మశాలి జిల్లా శ్రేణులు, యువజన నా యకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన డిఈ ఓ, ఎంఈఓ

.సుల్తానాబాద్,ఫిబ్రవరి 01 (నినాదం న్యూస్) : జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థిని జిల్లా విద్యాధికారి మాధవి, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య అభినందించారు.ఈనెల 4 తేదీ నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో నిర్వహించే జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు పెద్దపల్లి జిల్లా సుల్తానా బాద్ మండల లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల కు చెందిన విద్యార్థి ఏం సంప్రీత్ ను అభినందిం చారు.ఈ సందర్భంగా డి ఈ ఓ మాధవి జాతీయ క్రీడాకారున్ని అభినందిస్తూ పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయస్థాయిలో పాల్గొనడానికి వెళ్తున్న క్రీడాకా రుడు మంచి విజయం సాధించాలని ఆకాంక్షించా రు. ఎంఈఓ రాజయ్య, పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడు తూ సుల్తానాబాద్ మండలానికి, పాఠశాలకు మం చి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్ విద్యార్థి ఏం సంప్రీత్ ను కోచ్ సత్యనారాయణ ను అభినందించారు.

ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు.

.మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): నస్పూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత దేవాలయంలో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కండేయ జ యంతిని పురస్కరించుకొని ఆలయ ప్రాంగ ణంలో జెండా ఆవిష్కరించారు. ఆలయ అర్చ కులు శ్రీరాంభట్ల ఆనంద్ శర్మ, శ్రీరాంభట్ల సాత్విక్ శర్మ, శ్రీరాంభట్ల ఆకాష్ శర్మ, దేవరాజు వెంకటరమణల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, రుద్ర హోమం నిర్వహించారు. భక్తుల లలితా సహస్ర నామ పారాయణం, శివ నామ స్మరణతో ఆలయ పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలగా ని బొడ్డయ్య, ప్రధాన కార్యదర్శి, వేముల సురేష్, కోశాధికారి చిప్ప రాజబాబు, గౌరవ అధ్యక్షులు మెండే వెంకన్న, మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, దేవాలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, కోశాధికారి కుందారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి చిలువేరు సదానందం, గుండేటి యోగేశ్వర్, గౌరవ అధ్యక్షులు పాడేటి శంకరయ్య, ఆడెపు శంకరయ్య, ఉపాధ్యక్షులు దేవసాని నాగరాజు, కుసుమ శంకర్, సట్కూరి రవీందర్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

- మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు
- ఇంటర్ పరీక్షల కోసం 23 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- పతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమావేశం
- అదనపు కలెక్టర్ డి.వేణు

.పెద్దపల్లి ,ఫిబ్రవరి 01(నినాదం న్యూస్):జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు,ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు 33 పరీక్ష కేంద్రాలలో జరిగే విధంగా ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు.పరీక్ష కేంద్రంలో సి.సి.టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని,ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియ ట్ అధికారి కల్పన,జిల్లా విద్యాశాఖ అధికారి పంచాయతీ,మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- ఫారెన్ స్ట్రీట్ లో కాలనీలో తనిఖీలు
- నేరాల నియంత్రణ కు సి.సి,కెమెరాల ఏర్పాటు చేసుకోవాలి
- 60 వాహనాలు సీజ్

.పెద్దపల్లి,ఫిబ్రవరి01(నినాదం న్యూస్): యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీ.ఐ.ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని,ఫారెన్ స్ట్రీట్ లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అదేశాల మేరకు పెద్దపల్లి సీ.ఐ.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా కాలనీ లో ఇండ్లలలో తనిఖీలు నిర్వహించి,సరైన ధ్రువపత్రాలు లేని 50-బైక్ లు,06-ఆటో లు,04 కారులు మొత్తం 60 వాహనాలు సీజ్ చేశారు.ఈ సందర్భంగా సీ.ఐ.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యతని,కాలనీ లో కొత్త వ్యక్తులు,నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం,డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా ఏమైనా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు.సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ త్రాలను కలిగి ఉండాలని,డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలన్నారు.కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీ.సీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని,భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కమ్యూనిటీ ప్రోగ్రాం లో భాగంగా నలుగురు ఎస్ఐ లు,పది మంది ఏఎస్ఐలు,ముప్పై మంది కానిస్టేబుళ్లు,ఎనిమిది మంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

8 ఇంక్లైన్ కాలనీలో ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

.8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 01, నినాదం న్యూస్.: ఈ రోజు ఉదయం స్థానిక హనుమాన్ నగర్ లోని పద్మశాలి సేవా సంఘం భవనం వద్ద శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా 8 ఇంక్లైన్ కాలనీ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్ర పాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సంఘం అధ్యక్ష కార్యదర్శులు తోపాటు అర్చకులు స్వామి శివదాసు చేత ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్. ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, సంఘం గౌరవ అధ్యక్షులు గుండేటి ప్రభాకర్, వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయ మల్లు, గుడెల్లి లింగయ్య, నెల్లి కనకయ్య, దుబ్బ కుమారస్వామి తో పాటు కమిటీ సభ్యులు మెరుగు రాజేశం, దామర్శెట్టి మహేష్, మంతు.బిక్షపతి, చిందం రాజేందర్, శ్రీనివాస్, తాటిపాముల.రాజ్యలక్ష్మి, దువ్వ శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో కుల బాంధవులు పాల్గొని శ్రీ భక్త మార్కండేయ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది.

సీనియర్ జర్నలిస్టుకు విజ్ఞన్న యువసేన చేయూత

- రూ.10 వేల ఆర్థిక సాయం

.పెద్దపల్లి,ఫిబ్రవరి01(నినాదం న్యూస్):విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సీనియర్ జర్నలిస్టుకు ప్రమాదంలో కాలు కోల్పోయి దీనస్థితిలో ఉన్న ఆయనకు రూ,10 వేలు ఆర్థిక సాయం అందించి నేనున్నాను అంటూ అండగా నిలిచారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామానికి చెందిన బందెల రాజశేఖర్ గత రెండు దశాబ్దాలుగా వివిధ దినపత్రికలో పనిచేస్తున్నారు. గత నెల రోల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కుడికాలు కోల్పోయాడు.విషయం తెలుసుకున్న విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి చిన్నరాతిపల్లి గ్రామంలో ఉన్న బందెల రాజశేఖర్ ను శనివారం సాయంత్రం పరామర్శించారు. రాజశేఖర్ కు రూ.10 వేల ఆర్థిక సాయం అందించి తనకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ బందేల రాజశేఖర్ లాంటి సీనియర్ జర్నలిస్టు ప్రమాదానికి గురై కాలు కోల్పోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని భవిష్యత్తులో వైద్య ఖర్చుల కోసం తాను కొంత ఆర్థిక సాయం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఆయన వెంట సీనియర్ జర్నలిస్టు దొమ్మటి రాజేష్, వోద్నాల అజయ్, గూగులోతు రామచందర్, బందేల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే-5 గని..బొగ్గు ఉత్పత్తిలో టాప్

. మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): ఉద్యోగుల సమిష్టి కృషితోనే బొగ్గు ఉత్పత్తిలో ఆర్కే-5 గని జనవరి మాసంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఆర్కే-5, ఆర్కే-6 గ్రూపు ఏజెంట్ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం గని ఆవరణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %=ఖ% 5 ఉద్యోగుల్లో పోటీ వాతావరణం నెలకొనడంతో ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు అంతా కలిసికట్టుగా పనిచేసి గత ఆరు నెలలుగా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జనవరి మాసంలో 97 శాతం ఉత్పత్తి తో పాటు ఓఎంఎస్ 1.05 సాధించామన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించేలా మరింత నిబద్ధతతో కృషి చేయాలని ఉద్యోగులను కోరారు. సంస్థ చైర్మన్, డైరెక్టర్ల నిరంతర సమీక్షలు , సూచనలు... జీఎం గారి ప్రత్యేక పర్యవేక్షణ పూర్తి సహకారంతో గని పరిధిలో ప్రణాళికలు రచించుకొని కంపెనీ స్థాయిలోనే మెరుగైన ఫలితాలు సాధించి ఆర్కే-5 గని ముందంజలో నిలపాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో నిబద్ధతతో సంస్థ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే దిశగా ఉద్యోగులందరూ కృషి చేయాలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝ,గ్రూప్ ఇంజనీర్ శ్రీనివాస భట్టాచార్య, రక్షణాధికారి రాందాస్ ,సంక్షేమ అధికారి రణదీప్ గౌడ్, ఫిట్ ఇంజనీర్ శ్రీకాంత్ యాదవ్, ఇంజనీర్ సారయ్య, ఫిట్ సెక్రటరీ నర్సింగరావు, అండర్ మేనేజర్లు , సూపర్వైజర్లు , మైనింగ్ స్టాఫ్ , యూనియన్ ల ప్రతినిధులు ,పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడులు

.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 01(నినాదం న్యూస్) : కొమురం భీం ఆసిఫాబాద్ దహేగాం మండలంలోని మర్రిపల్లి, కల్వాడ, దేవులగూడ, కమ్మర్‌పల్లి గ్రామాల్లోని నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్టు ఎక్సైజ్ సీ.ఐ వి. రవి తెలిపారు. 20 లీటర్ల నాటుసారాని స్వాధీనపరుచుకొని ఇదుగురిపై కేసులు నమోదు చేసి, 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్టు తెలిపారు.నాటు సారా, గంజాయి మరియు మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన సదస్సు నిర్వహించినట్టు కాగజ్నగర్ కాగజ్నగర్ ఎక్సైజ్ సీఐ వి. రవి తెలిపారు. ఈ దాడుల్లో ఆదిలాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు డి.గంగారెడ్డి, అక్బర్ హుస్సేన్, ఎస్సైలు ఐ.సురేష్, పి.రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా జాతర నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

.మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్):జిల్లాలోని బొక్కలగుట్ట ప్రాంతంలో ఈనెల 14వ తేదీ నుండి జరిగే గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జాతర కమిటీ ప్రతినిధులతో కలిసి జాతర గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15, 16 తేదీలలో జరిగే మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణ దిశగా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పెద్ది భారవ్ పటేల్, గంజి రాజన్న ఆదివాసీ నాయకులు, సాంస్కృతిక కళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేస్నేని రాజన్న పాల్గొన్నారు.

పారమిత స్కూల్‌లో ఆకట్టుకున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రాజెక్టులు

.కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్):స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఈరోజు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలోబాగంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 400 మంది విద్యార్థులచే చిత్రీకరించిన 280ఆర్టులు, 125 క్రాఫ్టులు మెత్తం 405 కళాకృతులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఇస్రో చంద్రయాన్-3 కల్చరల్ హెరిటేజ్, జంతు సంరక్షణ, ప్రకృతి పర్యావరణము క్రాఫ్టుల ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పారమిత పాఠశాలల చెర్మన్ మాట్లాడుతూ మాటలతో వ్యక్త పరచలేని భావాలను ఆర్ట్, క్రాఫ్ట్ ల ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రులకు చిత్ర లేఖనం పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ యెక్క ఎగ్జిబిషన్ చాలా మంది, తల్లిదండ్రు వీక్షించారు. ఈ కార్యక్రమ్లో పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అమోకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వియయం. ప్రపాద్ పాల్గొన్నారు.

బాలికా విద్యకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చేయూత

- **3000 మందికి స్కాలర్‌షిప్‌లు**

హైదరాబాద్, ఫిబ్రవరి1 (నినాదం న్యూస్) : ప్రముఖ భారత వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, మహిళా సాధికారతకు తమ నిబద్ధతను చాటుతూ 3000 మంది బాలికలకు స్కాలర్‌షిప్‌లు ప్రకటించింది. హైదరాబాద్‌లోని సోమాజిగూడలో గల తెలంగాణ స్టేట్ ఐఏఎస్ ఆఫీసర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో, 2024-25 సంవత్సరానికి గాను ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా.. శిశు సంక్షేమ శాఖల మంత్రి డి.అనసూయ (సీతక్క) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ ఇండియా ఆపరేషన్స్ ఎండి ఆషర్ ఓ, రెస్ట్ ఆఫ్ ఇండియా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ రిటైల్ హెడ్ సిరాజ్ పికె, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జోనల్ హెడ్ మొహమ్మద్ షరీజ్ కె, జోనల్ హెడ్ షానిల్ కె, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజ్‌మెంట్ సభ్యులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 21,000 మంది బాలికల విద్యకు మద్దతుగా రూ.16 కోట్లు కేటాయించగా, తెలంగాణ రాష్ట్రంలోని 116 కళాశాలల్లో చదువుతున్న 3,000 మంది బాలికల కోసం రూ.3.14 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపి అహమ్మద్ మాట్లాడుతూ, 'విద్య అనేది ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన సాధనం. ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ద్వారా, సమాజంలో యువతులకు ఉన్న అడ్డంకులను తొలగించి, వారు తమ విద్యావకాశాలను మెరుగుపరుచుకునేలా ప్రోత్సహిస్తున్నాము. తద్వారా వారు తమ ఆకాంక్షలను నెరవేర్చుకుని, సమాజానికి ఉపయోగపడతారని' అన్నారు. మలబార్ గ్రూప్ 1999లో స్థాపించబడిన మలబార్ చారిటబుల్ ట్రస్ట్ (ఎంసీటీ) ద్వారా తమ లాభాలలో 5శాతం విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పేదరిక నిర్మూలన వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తుంది. 2007లో ప్రారంభించబడిన 'మలబార్ నేషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్' ద్వారా ఇప్పటివరకు 95,000 మందికి పైగా బాలికలకు ?760 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించింది. తెలంగాణలో 22,400 మంది విద్యార్థినులకు రూ.13.74 కోట్లు అందించింది. ఈ స్కాలర్‌షిప్‌తో పాటు, 'హంగర్-ఫ్రీ వరల్డ్' ప్రాజెక్ట్ ద్వారా నిరుపేదలకు పౌష్టికాహారం, 'గ్రాండ్ హోమ్ ప్రాజెక్ట్' ద్వారా నిరుపేద మహిళలకు ఆశ్రయం, 12 రాష్ట్రాలలో 501 మైక్రో-లెర్నింగ్ సెంటర్ల ద్వారా డ్రాపౌట్ విద్యార్థులకు విద్యను అందిస్తోంది. ఇప్పటివరకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో రూ.282.29 కోట్లకు పైగా ఖర్చు చేసింది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, వ్యాపారంతో పాటు సామాజిక బాధ్యతలను కూడా సమానంగా నిర్వహిస్తూ, స్థిరమైన అభివృద్ధికి కృషి చేస్తోంది.

రేనే హాస్పిటల్‌లో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం ప్రారంభం

- **జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజిని ప్రియదర్శిని**

కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్) : ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రమైన రజిని ఫెర్టిలిటీ సెంటర్లో శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది దానిలో భాగంగా ఈ రోజు రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో.డాక్టర్ బంగారి స్వామి వారి సతీమణి రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్ పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజిని ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ, రెండు లక్షల రూపాయలు వరకు ఖర్చు అయ్యే సంతాన సాఫల్య వైద్యానికి ఈ క్యాంపులో నమోదు చేసుకు దంపతులకు కేవలం.1,49,999/- లకు మాత్రమే అందించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపు ఫిబ్రవరి 1నుండి 28వరకు నిర్వహిస్తున్నామని, దీనిలో నమోదు చేసుకున్న వారినుండి లక్కీ డ్రా ద్వారా పది మంది దంపతులను ఎంపిక చేసి వారికి ఉచితంగా ఐవిఎఫ్ చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ విధంగా గత 4 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రతి ఏడు నిర్వహిస్తామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశ ముఖ్య అతిథి ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ, తన తల్లి కీ.శే.బంగారి లక్ష్మి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు

నిర్వహిస్తామని దాంట్లో భాగంగా ఉచిత కీలు మార్పిడి వైద్య శిబిరం కూడా వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు, చేస్తామని అన్నారు. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయినా కూడా మా అందరినీ ఉన్నత విద్య వంతుల్ని చేయడంలో మా తల్లి పాత్ర మరువలేనిది అని, మాకు మంచి విలువలతో కూడిన విద్యా బుద్ధులను మాకు నేర్పించడం ఆమె చలవే అన్నారు. మా జీవితం పూర్తిగా వైద్య సేవకే అంకితం అన్నారు, వైద్య రంగంలో వచ్చే ప్రతి ఆధునిక మార్పులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూ పేషెంట్లకు ఎప్పటికప్పుడు తగిన మార్పుల ద్వారా ఆధునిక వైద్య విధానాలు అమలు చేయడంలో ఉత్తర తెలంగాణలోనే రెనే హాస్పిటల్స్ ముందుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, సీనియర్ ఫీజేషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, క్రిటికల్ కేర్ వైద్యులు డా.కృష్ణారెడ్డి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- **ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ**
- **కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్) : త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని , ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జాయింట్ సీఈఓ లోకేష్ కుమార్, డిప్యూటీ సీఈవో సత్యవాణితో కలిసి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు

నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో ఎన్నికలకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. కరీంనగర్ జిల్లాలో 103 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని, జంబో బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వాటిని చెక్ చేసి ఉంచామని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు అధికారులు పాల్గొన్నారు.

యువత దేశ భవితకు పునాది

- **పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్) : కరీంనగర్ లోని పద్మనాయక కల్యాణ మండపంలో జరిగిన యువత సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవి అనేది ముఖ్యం కాదని నేను కేవలం సేవకున్ని సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని యువతను ప్రభుత్వం తప్పు తోవ పట్టించిందని గద్దెనెక్కి ఈరోజు యువతను మరిచిపోయారని ఆ యువత లేకుంటే ఈ ప్రభుత్వాలు మనుగడనే లేదని యువతకు యువ వికాస్ కింద ఐదు లక్షల వడ్డీ లేని రుణాన్ని ఇస్తానని డిగ్రీ చదువుకున్న వారికి లాప్టాప్ లు మరియు ఆడవారికి స్కూటీలు ఇస్తానని ఎన్నెన్నో హామీలు ఇచ్చి ఇలా మోసం చేశారని అన్నారు. ఆ సేవ చేసే గుణం ఉన్నది కాబట్టే కరోనా టైములో ప్రైవేటు టీచర్ల పరిస్థితిని చూడలేక నాటి ప్రభుత్వంతో కొట్లాడి 2000 రూపాయలు 25 కిలోల బియ్యం వచ్చేలా చేశానని అది కేవలం తెలంగాణ మాత్రమే సొంతమైందని వేరే ఇతర ఏ రాష్ట్రంలోనూ అమలు కాలేదని ప్రైవేట్ స్కూల్లో ఆన్ ట్రేని టీచర్ల కోసం డి.ఎల్.ఈ.డి సెంట్రల్ గవర్నమెంట్ ఓప్పించి డి.ఎల్.ఈ.డి తీసుకువచ్చానని దీని ద్వారా భారతదేశం లోని అన్ని రాష్ట్రాలకు లాభం కలిగిందని అన్నారు. నేను స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు

వస్తున్నానని ముఖ్యంగా చదువుకున్న యువత సరైన ప్రోత్సాహాలు లేక ఈ రోజున పెడదారులు పడుతున్నారని తనను గెలిపిస్తే యువతకు ప్రతి మండలాలలో రిసోర్సెస్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి శిక్షణ తరగతులు నిర్వహిస్తానని అన్నారు ముఖ్యంగా సరైన ఉద్యోగ అవకాశాలు లేకనే యువత పెడదారులు పడుతుందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ సంఘం ట్రస్మా తరపున ప్రతి మండలంలో రిజర్వేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి వీళ్ళ స్కిల్స్ డెవలప్మెంట్ కోసం కృషి చేస్తానని ప్రస్తుతం ఉన్న పరిజ్ఞానానికి తగ్గట్టు ట్రైనింగ్ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు.

మనం చేసే ర్యాగింగ్ ఇతరుల
ప్రాణాలు హరిస్తుంది : సమంత

సమంత ఏమన్నారంటే "రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.

సాయిపల్లవికి విశ్రాంతి అవసరం

సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబు తో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు" అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం 'తండేల్'. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.

తంగలాన్‌కు
అరుదైన అవకాశం

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.

మూడో పెళ్లికి అమీర్‌ఖాన్ సిద్ధం

బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేదనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.

సైఫ్ అలీఖాన్ కొడుకు సినిమా ఫస్ట్‌లుక్ రిలీజ్

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే ఇబ్రహీం ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహర్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే ఇబ్రహీం అలీఖాన్ ఓటీటీ డెబ్యూ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్, ఓటీటీ స్ట్రీమింగ్ వేదికను రివీల్ చేశారు మేకర్స్. ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్న చిత్రం నదానియన్. ఈ సినిమాలో శ్రీదేవి చిన్నకూతురు ఖుషి కపూర్ కథానాయికగా నటిస్తుంది. షాన గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోనేం మిశ్రా కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఈ చిత్రం యూత్‌ఫుల్ కథతో రాబోతున్నట్లు తెలుస్తుంది.

తండేల్ ప్రీ రిలీజ్ వేడుక వాయిదా

నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్. మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా శనివారం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వేడుక రేపటికి వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. "ది ఐకానిక్ తండేల్ జాతరను రేపటికి వాయిదా వేస్తున్నాం. ఈవెంట్ భారీ స్థాయిలో ఉంటుంది. ఈ పాలి యాట గురితప్పేదే లేదేస్" అంటూ పోస్ట్ పెట్టింది. ఇక ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్న విషయం తెలిసిందే.

రష్మిక డెడికేషన్‌కు హాట్సాప్ : విక్కీకౌశల్



మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్ధతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు

నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741